18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 03 అక్టోబర్ 2024 | పేజీలు 16

గాంధీజీ స్ఫూర్తితో
# ప్రభుత్వ పాలన సాగుతోంది

**అభివృద్ధితో పాటు స్వచ్ఛతకు కూడా అంతే ప్రాధాన్యం ఇస్తున్నాం**

**స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**సెయింట్ ఆన్స్ పబ్లిక్ స్కూల్ ఘనంగా కార్యక్రమం**

**కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీలు, జిల్లా కలెక్టర్**

అనంతపురం మేజర్ న్యూస్:

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో అభివృద్ధికి ఎంత ప్రాధాన్యం ఇస్తున్నామో.. స్వచ్ఛతకు కూడా అంతే ప్రాధాన్యం ఇస్తున్నామని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం



రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పరిధిలోని సెయింట్ ఆన్స్ పబ్లిక్ స్కూల్ లో స్వచ్ఛత-హి-సేవా-2024 కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పరిటాల సునీతతో పాటు అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, హిందూపురం ఎంపీ బి.కే.పార్థసారథి, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

మిగతా 3లో







# ఫ్రాడ్ గురు!!

నాడు పత్రికలో చిరుద్యోగి నేడు భో"మ్యాన్

**తాజాగా బళ్లారి రోడ్డులో రూ. 11కోట్ల పరుల స్థలానికి డూప్లికేట్ డాక్యుమెంట్ల సృష్టి**

**రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఉద్యోగికాని ఉద్యోగి ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్లు**

- మోసాలు కప్పిపుచ్చేందుకు బాహ్య ప్రపంచంలో సేవలు
- రాజకీయంగా ఎదిగేందుకు పలువురు నేతలకు కాసుల ఎర
- ఇది ఓ కార్పొరేటర్ భర్త భూమాయలు

**మేజర్‌గా టచ్ చేస్తే ఓ 25 భూ"మాయలు వెలుగులోకి**

అప్పుడు అదే చెప్పాం.. ఇప్పుడు అదే చెబుతున్నాము. నాడు పత్రికలో పేపర్ సర్క్యులేషన్ లో చిరుద్యోగిగా పని చేసిన ఒక వ్యక్తి . కొన్ని పాడు పనులతో భో"మ్యాన్ గా అవతారం ఎత్తాడని అది కూడా అతి తక్కువ కాలంలోనే రూ. కోట్లకు పడగలెత్తాడని స్పష్టంగా సుస్పష్టంగా ఆయన ఏ విధంగా ఇంత డబ్బు సంపాదించాడు అన్నది తెలియజేశాము. అనంతపురం పరిధిలో విలువైన భూములను గుర్తించడం ఆ భూములకు సంబంధించిన వారు చేరువలో లేకపోతే ఆ భూమి తన పరం చేసుకుని అమ్మేసిన ఉదంతాలను పలు పక్కా ఆధారాలతో ఇలా పాఠకుల ముందుకు చిత్తగించండి అమాంతం.

04

■ అనంతపురం టౌన్, మేజర్ న్యూస్










04

## ప్రతిపక్ష నేతలపై

# అధికార కక్ష!?





**మేయర్, జడ్పీ చైర్ పర్సన్‌కు గన్‌మెన్ల తొలగింపుపై సర్వత్రా విమర్శలు**

అర్బన్ ఎమ్మెల్యే గన్‌మెన్లను వెనక్కి పంపడంపై భిన్నవాదనలు






## పారిశుద్ధ్య కార్మికులకు సామాగ్రి కిట్ల పంపిణీ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : స్థానిక మండల కేంద్రంలోని బుధ వారం పంచాయతీ కార్యాల యంలో పారిశుద్ధ్య కార్మికులకు హరి హెూమ్ కర్మాగారం సమస్త మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 20వేల విలువచేసే కిట్ల పంపిణీ చేశారు. అందులో రబ్బర్ షూస్, హెల్మెట్స్, మాస్క్ తదితర వస్తువులను ఎంపీడీవో జి.రఘునాథ్ పంచాయ తీ కార్యదర్శి, వెంకటరమణ, ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు హరి ఓం సమస్తవారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి బలరాం రావు, ఉపాధి హామీ సహాయకులు రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి



పామిడి, మేజర్ న్యూస్: పట్టణం లోని పంచాయతీ కార్యాలయంలో బుధవారం మహాత్మాగాంధీ జ యంతి వేడుకలను ఆర్యవైశ్యులు, పంచాయతీ సిబ్బంది ఘనంగా నిర్వ హించారు. ముందుగా స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయం నుంచి ఆర్యవైశ్యులు గాంధీ చిత్రపటంతో ర్యాలీ చేపట్టి పంచాయతీ కార్యాలయం చేరుకున్నారు. పంచా యతీ కార్యాలయంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షులు నారాయణమూర్తి మాట్లాడుతూ...ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలను స్మరించుకున్నారు. స్వదేశీ విధానం, గ్రామాల అభివృద్ధి, సమైక్యతా భావాన్ని గుర్తు చేసుకున్నారు. బాపూజీ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం పట్టుదలగా నిలబడి, ఆచరించి, భారతదేశం స్వాతంత్ర్యం సాధించుటలో కీలక పాత్ర పోషించారన్నారు. భారత దేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే తనదైన ముద్ర వేసి మహోన్నత వ్యక్తిగా అవతరించారన్నారు. బాపూజీ చూపిన అహింసా, సత్యం సిద్ధాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. అనంతరం బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: జిల్లాజైలు,ఖైదీల వ్యవసాయ క్షేత్రం పర్యవేక్షణ అధికారి బి. చంద్ర శేఖర్, జిల్లా జైలు, పర్యవేక్షణా ధికారి షఫీ ఉర్ రహ్మాన్ ఆధ్వ ర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఖైదీల సంక్షేమ దినోత్సవముగా జిల్లా జైలు, అనంతపురంలో బుధవారం అత్యంత వైభవముగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ హాజరయి ఖైదీలు ఇక ముందు ఎలా%శీ%టి పొరపాట్లు చేయకుండా సత్ప్రవర్తన కలిగి కుటుంబం తో కలిసి ఉండాలని, కర్మ సిద్ధంతానుసారం జైలు కు రావడం జరుగుతుందని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శివకుమార్ యాదవ్ ప్రసంగిస్తూ జైలును ఒక పాఠశాల గా భావి%శీ%చి జరిగిన తప్పులను సరిదిద్దుకుని మంచి వ్యక్తులుగా విడుదల కావాలని ఆకాంక్షించారు.మరొక వక్త డాక్టర్ ఈ బి. దేవి ప్రసంగిస్తూ మగ ఖై దీ లతో పాటు మహి ళ ఖైదీ లకు జైలు నందే ప్రతి వారము మహిళా డాక్టర్ ను పంపించి వైద్యం అందిస్తానని,జైలు పరిశుభ్రత గురించి ఆనందము వ్యక్తపరిచారు. అనురాధ, నాబార్డ్ జిల్లా మేనేజర్ ఖైది లకు మరిన్ని ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నాబార్డ్ తరుపున అందించడం జర్గుతుందని తెలియ జేశారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని మహిళా ఖైదీలకు జ్యోతి అధ్వర్యములో త్రెడ్ జ్యువలరీ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో జైలర్లు నాగరాజు,వసంతకుమార్,అచ్చం నాయుడు, మధుసూదన రెడ్డి, వైద్యాధికారి వినోద్,డిప్యూటీ జైలర్లు,సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహిళా ఖైదీలకు "త్రెడ్ జ్యూవెలరీ" యందు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.



# నమో వెంకటేశా! పాహిమాం.. పాహిమాం..

**జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం..**

**జనసేన ఆధ్వర్యంలో అనంతపురం పురవీధుల్లో నగర సంకీర్తన...**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సనాతన ధర్మం పట్ల చిత్తశుద్ధి లేని వైసిపి ప్రభుత్వంలో జరిగిన అనర్థాలకు చింతిస్తూ.. నమో వెంకటేశా పాహిమాం పాహిమాం అంటూ జనసేన నాయకులు అనంత పురవీధుల్లో కలియతిరి గారు. జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు అనంతపురం జనసేన అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గ ఇన్చార్జి టిసి వరుణ్ తన సంపూర్ణ సంఘీభావం తెలిపారు. ఆయన సూచనలు మేరకు బుధవారం సప్తగిరి సర్కిల్ లోని జనసేన పార్టీ కార్యాలయం నుంచి క్లాక్ టవర్ మీదుగా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో స్వామివారి గీతాలను ఆలపిస్తూ నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం శ్రీనివాస్ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో టిసి వరుణ్ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగర అధ్యక్షులు పొదిలి బాబురావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు వరుణ్ సౌజ న్యంతో పట్టుచీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, జిల్లా కార్యదర్శులు రాపా ధనుంజయ్, సిద్ధు, జిల్లా సహాయ కార్యదర్శులు జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు సదానందం, గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, దరాజ్ భాష, నగర కార్యదర్శులు విశ్వనాథ్, లాల్ స్వామి, నగర సహాయ కార్యదర్శి ఆకుల అశోక్, రాప్తాడు మండల అధ్యక్షులు గంటా రామంజి, వీరమహిళలు దాసరి సరిత, శరణ్య, కార్యక్రమాల కమిటీ సభ్యులు కలిమిశెట్టి వెంకటేష్, సంతోష్ మరియు నాయకులు ప్రసాద్, గోవర్ధన్, సల్మాన్, హీద్దూ, బళ్లారి అనిల్, హరికృష్ణ, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రులకు ఆలయాలు ముస్తాబు



పామిడి, మేజర్ న్యూస్ : దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలకు అమ్మవారి ఆలయాలు ముస్తాబ య్యాయి. ఈ సందర్భంగా పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయం, అంబా భవాని దేవాలయ ం, అనంపల్లి ఒడ్డుగట్టు సుంకులమ్మ, రంగసుభే ఫిర్కా భగవాన్ దాస్ విఠోభా దేవాలయంలోని అంబాభవాని దేవాలయాలు ముస్తాబ య్యాయి. అందులో భాగంగా పామిడి కన్యకాపరమేశ్వరి ఆలయంలో 3న రాజరాజే శ్వరి అలంకరణ, 4న మహాలక్ష్మీ అలంకరణ, 5న గాయత్రి అలంకరణ, 6న వెంకటే శ్వరస్వామి అలంకరణ, 7న అన్నపూర్ణ అలంకరణ, 8న లలితదేవి అలంకరణ, 9న సరస్వతీదేవి అలంకరణ, 10న మహిషాసుర మర్దని అలంకరణ, 11న నారాయణి అలంకరణ, 12న విజయలక్ష్మి అలంకరణ చేపట్టనున్నట్లు పామిడి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉపేంద్ర బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## వరి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



గార్లదిన్నె మేజర్ న్యూస్: గార్లదిన్నె మండలం లోని యర్రగుంట్ల , కమలాపురం, కొప్పలకొండ గ్రామంలో ఈ పంట 2024 నమోదు చేసిన వివరాలను సరిగ్గా నామోదు చేసారా లేదా అని జిల్లా వ్యవసాయ అధికారి .ఉమామహేశ్వరమ్మ తనిఖీ (సూపర్ చెక్) చేసారు ఖరీఫ్ 2024 ఆర్.బి.కె సిబ్బంది ఈక్రాప్ బుకింగ్ చేసిన పంటల వివరాలు కమీషనర్ సూచించిన తనిఖీ చేసారు.మండల వ్యవసాయ అధికారి. సోమశేఖర్ హాజరయ్యారు. ఖరీఫ్ 2024ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు ఈ కేవైసీ (వేలిముద్ర) చేయడానికి చివరి రోజు 03.10.2024 కనుక మీ పరిధి లో ఉన్న రైతు సేవా కేంద్రం సిబ్బంది తో కలిసి ఈ కేవైసీ వేలు ముద్ర ) చేయించుకోవలసిందిగా ఎప్పటికి వరకు 9427 మంది రైతుల కు గాను 9078 మంది రైతులు ఈ కేవైసీ (వేలిముద్ర) చేయించుకున్నారు. ఇంకా 349 మిగిలిన రైతులు ఈ కేవైసీ (వేలిముద్ర) వేయలేదు రేపు చివరి రోజు కనుక రైతు సేవా కేంద్రం సిబ్బంది తో సంప్రదించి ఈ కేవైసీ (వేలిముద్ర) చేయించుకోవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో విహెచ్ఎ లు శిరీష, ఆమని, మల్లికార్జున మరియు రైతులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై విచక్షణారహితంగా దాడి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని పాతూరులో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సతీష్ అనే వ్యక్తిపై విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచిన సంఘటన బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. నగరంలోని శ్రీకృష్ణ హెూటల్ లో మాస్టర్ గా పనిచేసుకుంటున్న తాడిపత్రికి చెందిన సతీష్ అనే వ్యక్తిపై కొందరు దాడి చేసి విచక్షణారహితంగా గాయపరిచినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. బుధవారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో సెల్ఫోన్ చోరీ చేసేందుకు వచ్చాడని అనుమానంతో తనను విచక్షణారహితంగా చితకబాదారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తీవ్రంగా గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గాంధీ జయంతి రోజు మాంసం విక్రయాలు

**- పట్టించుకోని పంచాయతీ అధికారులు**



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని మహాత్మాగాంధీ జయంతి రోజున బుధ వారం విచ్చలవిడిగా మాంసం విక్రయా లు జరిగాయి. ఏకంగా బీసీసీ రోడ్డు పక్కన మాంసం విక్రయదారులు బహి రంగంగానే మాంసం విక్రయిస్తున్నా పంచాయతీ అధికా రులు పట్టించు కోవడం లేదన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. స్వతంత్ర్య, గణతంత్ర్య దినోత్సవాలతో పాటు గాంధీ జయంతి, వర్ధంతి పలు ప్రత్యేక దినాలలో మాంసం విక్రయించరాదన్న నిబంధనలు ఉన్నప్పటికీ వాటికి మాంసం విక్రయదారులు నీళ్లు వదిలారని పలువురు మండిపడుతున్నారు. రోడ్డు పక్కనే యథేచ్ఛగా మాంసం విక్రయాలపై ఓ వీడియో నెట్టింట హల్చల్ చేస్తోంది. మాంసం విక్రయదారులపై చర్యలు తీసుకోవాలని ఐక్యమాదిగ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు వంకరాజుకాలువ వెంకటేష్ అధికారులను కోరారు.

## వ్యక్తి ఆత్మహత్యాయత్నం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని రామచంద్ర నగర్ కు చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తి బుధవారం మధ్యాహ్నం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉందని పరీక్షించిన వైద్యులు వెల్లడించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వైద్య ఆరోగ్య శాఖలో గాంధీ జయంతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి అక్టోబర్ 2 సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా ఈ. బి దేవి కార్యాలయం నందు గాంధీ జి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశ స్వతంత్రం కోసం శాంతి మార్గాన్ని ఎన్నుకొని పోరాటం చేసారని ఆహింసనే ఆయుధంగా మలుచు కొన్నాడని మన మందరం కూడా శాంతి మార్గాన్ని పాటించితే సమాజంలో శాంతి యుత మైన వాతావరణం నెలకొని దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు , డెమో త్యాగరాజ్, ఆరోగ్య బోధన అధికారి గంగాధర్, సూపరిండెంట్స్ విజయభాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తాంజనేయస్వామి ఆలయం పరిశీలన



పామిడి, మేజర్ న్యూస్ : పామిడి పెన్నానదిలో వెలసిన భక్తాంజనే యస్వామి దేవాలయంలో స్వామి వారి మూలవిరాట్ను అపహరించడంతో క్లూస్ టీం సభ్యులు, తహసీల్దార్ శ్రీధరమూర్తి మంగళవారం ఆలయాన్ని పరిశీలించారు. క్లూస్ టీం ఆధారాలను సేకరించారు. తహసీల్దార్ ఆలయాల పరిసరాలను తనిఖీ చేశారు. ఆలయాల భద్రత పెంచేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

# గాంధీ జయంతిని విస్మరించడం.. జాతిపితను అవమానించడమే!

**మహాత్ముని జయంతి వేడుకలకు దూరంగా ఉపాధి హామీ కార్యాలయం**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయం గాంధీ జయంతి విస్మరించి, మహాత్మునికి నివాళు లర్పించకుండా, జాతిపితను అవమానించడమే నన్న విమర్శలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా మూడు జాతీయ సెలవు దినాల్లో ఒకటైన గాంధీ జయంతి వేడుకలను బుధవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. అయితే కేంద్ర ప్రభుత్వం నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు, సిబ్బంది మహాత్మా గాంధీ జయంతి వేడుకలు దూరంగా ఉండటం పట్టణంలో చర్చనీయాంశమైంది. జాతీయస్థాయిలో మహాత్ముని పేరు మీద కొనసాగే ఉపాధి హామీ పథకం అధికారులు ఆయన జయంతి వేడుకలు జరుపు కోకపోవడం విచారకరమని పలువురు భావిస్తున్నారు. సత్యం, అహింస మార్గాలను ఎంచుకొని దేశ స్వాతంత్రానికి కృషిచేసిన మహనీయుని ఆయన జయంతి రోజున స్మరించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. మహాత్మా గాంధీ 155 వ జయంతిని



ఉరవకొండ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కార్యాలయం

పురస్కరించుకొని జాతిపితకు నివాళులర్పించడం భారత పౌరులుగా మన సంస్కారం. అయితే మహాత్ముని జయంతి వేడుకలు సందర్భంగా జాతిపితకు కనీసం నివాళులర్పించే తీరిక కూడా ఉపాధి అధికారులు, సిబ్బందికి లేకపోవడం జాతిపిత మహాత్మా గాంధీని అవమానించడమేనని పలువురు అధికారులు, స్థానికులు వాపోయారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇలాంటి నిర్లక్ష్య, బాధ్యతారాహిత్య చర్యలు పునరావృతం కాకుండా అధికారులు, సిబ్బంది పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## మృతుని కుటుంబానికి టిడిపి నాయకులు రమేష్ ఆర్థిక సహాయం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం 21వ డివిజన్ మున్నా నగర్ లోని లిఖిత్ కుమార్ అనే బాలుడు మృతి చెందడంతో విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు, రాయలసీమ బలిజ మహా సంఘం యువజన అధ్యక్షులు తొండపు నాటి రమేష్ రాయల్ బాధిత కుటుం బానికి 10,000 ఆర్థిక సహాయం అందించారు. ఏ సమస్య వచ్చినా తాను మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని రమేష్ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గురుమూర్తి, రుషివర్ధన్, సుదర్శన్, ముఖేష్, వినోద్, శ్రీదేవి నిర్మల, రేవంత్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై గ్రామ సభలు



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పనులపై అన్ని గ్రామ పంచాయతీ లలో గ్రామ సభలు నిర్వహించారు. ఉపాధి పనులు పై సర్చించి పనులు గుర్తించి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధి హామీ సిబ్బంది తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా శ్రీ చిక్కణేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**అన్నదానం నిర్వహించిన అవ్వ వెంకటేశ్వర్లు ఫ్యామిలీ**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించ బడినది అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం దాత (సప్తగిరి హొటల్) అవ్వ వెంకటేశులు మరియు ఫ్యామిలీ వారి కుటుంబ సభ్యులు స్వామివారికి ఉదయాన్నే గంగపూజ రుద్రాభిషేకం బస్మాభిషేకం మంత్ర పుష్పం ఆగ పూజ పంచామృతాభిషేకాలు తదితరులు పూజలు నిర్వహిం చినట్లు ఆలయ అర్చకులు వీరేష్ స్వామి తెలిపారు. మధ్యాహ్నం వందలాది మంది భక్తాదులకు అన్న నైవేద్యాన్ని ప్రసాదంగా వడ్డించారు. ఈ సందర్భంగా వందలమంది భక్తాదులు స్వామివారినీ దర్శించుకుని ప్రసాదం స్వీకరించారు.

## జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా వన్నూరు స్వామి కట్టమీద స్వచ్ఛత హీ 2024 సంవత్సరం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున ముందుగా అధికారులు, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి గాంధీ చిత్ర పటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం కోసం కలలుగన్న జాతిపిత మహాత్మా గాంధీ అని గాంధీని ఆదర్శంగా తీసుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేద్దామని, అలాగే ఉపాధి హామీ పథకం ను సద్వినియోగం చేసుకుని గ్రామాల అభివృద్ధిలో అధికారులు కీలకపాత్ర పోషించాలని అన్నారు. బెళుగుప్ప లో స్వచ్ఛ భారత్ పథకం అములుకు ఎంతోకృషిచేసి పారిశుద్యం మెరుగుకు చర్యలు తీసుకున్న పంచాయతీ కార్యదర్శి వెంకటేశులుకు టిడిపి నాయకులు సచివాలయం సిబ్బంది పారిశు ధ్య కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి చౌడేశ్వరి దేవి శరన్నవరాత్రులు

**తాడిపత్రి మేయర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలోని ఎల్లనూరు రోడ్డు వాటర్ ట్యాంక్ వద్ద శ్రీ విజయ చౌడేశ్వరి దేవి గుడి నందు దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీ విజయ చౌడేశ్వరి దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ 03 నుండి 13 వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పది రోజులు జరిగే పూజా కార్యక్రమాల్లో ,సాయంత్రం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో మీరు మీ కుటుంబ సభ్యులు తప్పనిసరిగా పాల్గొనాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. కావున మీరు తప్పక ఈ యొక్క కార్యక్రమాలలో పాల్గొని ఆ విజయ చౌడేశ్వరి దేవి కృపకు పాత్రులు కావాలని ఉత్సవ సమితి కమిటీ సభ్యులు తెలిపారు.

## ఉత్తమ అధికారులుగా కుందుర్పి ఎంపీడీఓ పంచాయతీ కార్యదర్శి



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండల ఎంపీడీవో లక్ష్మీనరసింహ, కుందుర్పి పంచాయతీ కార్యదర్శి మహబుబ్ బాషాలు ఉత్తమ అధికారులుగా బుధవారం జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతహిసేవ కార్యక్రమం కుందుర్పి పంచాయితీలో చక్కగా నిర్వహించారు. స్వచ్ఛతహిసేవ కార్యక్రమం స్వచ్ఛతహిసేవ కార్యక్రమం నిర్వహణలో రాష్ట్రంలో అనంతపురం జిల్లాకు ప్రథమ స్థానంలో దక్కింది. కుందుర్పి పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీఓలు చక్కటి ప్రతిభ కనబరిచి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో జిల్లా కేంద్రంలోని గురువారం జరిగిన 155వ గాంధీ జయంతి కార్యక్రమంలో కుందుర్పి ఎంపిడిఓ లక్ష్మీ నరసింహ, పంచాయతీ కార్యదర్శ మహబూబ్ బాషాలను కలెక్టర్ వినోద్ కుమార్, ఎంపీలు లక్ష్మీనారాయణ పార్థిసారథి, ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా ఉత్తమ అధికారులుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. వారు ఉత్తమ అధికారులపై ఎంపిక కావడం కుందుర్పి సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి, సచివాలయ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా మహత్మ గాంధీ జయంతి వేడుకలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు, గుంతకల్ ఇన్చార్జి నారాయణస్వామి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా గుంతకల్ గాంధీ చౌక్ నందు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలతో అలంకరించడం జరిగింది. మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం నందు గుంతకల్ పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్. కృష్ణారెడ్డి, మరియు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, గుమ్మనూరు వెంకటేశ్వర్లు, తలారి మస్తానప్ప అనంతపురం టిడిపి పార్లమెంట్ డాక్టర్ సెల్ అధ్యక్షురాలు హిమబిందు, ఎన్డీఏ కూటమి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం జాతిపిత మహాత్ముని జయంతిని పురస్కరిం చుకొని ఐసిడి ఎస్ అటెండర్ రామక్క భాయ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమెతో పాటు ఆమె మనవరాలు శ్రీలక్ష్మి, అమృత భాయ్, మనవుడు లక్ష్మణ్ నాయక్ గాంధీ మహాత్మునికి నమస్కరించి శ్రద్ధాంజలి ఘటించారు. స్వాతంత్ర పోరాటంలో ఆయన చేసిన సేవలకు స్ఫూర్తిగా తన పిల్లలతో కలిసి జాతిపితకు శ్రద్ధాంజలి ఘటించినట్లు తెలిపారు. సత్యం, అహింస అనేవి గాంధీ చెప్పిన సిద్ధాంతాలని, భవిష్యత్తు తరాలకు మహాత్ముని విధానాలు అనుసరణీయమని రామక్కాబాయ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది ఆంజనేయులు పాల్గొన్నారు.

## హీరేహాళ్ తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో స్వచ్ఛత హై కే సేవ కార్యక్రమం



**డి.హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తాసి ల్దార్ ఆవరణంలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతహై కి సేవా కార్యక్ర మంలో భాగంగా తాసిల్దార్ అనిల్ కుమార్, ఉప తాసిల్దార్ బసవ కుమార్ ఆధ్వర్యంలో కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో వీఆర్వోలు, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమంలో అల్పాహారం ఏర్పాటు



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణ పరిధిలోని శ్రీనివాసపురంలో ఉన్న శ్రీ శివకృష్ణ సాయి వృద్ధాశ్రమం నందు బుధవారం ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధుల కు అల్పాహారం ఏర్పాటు చేశారు.కీ.శే ఉమ్మడి అశ్వర్థమ్మ గారి జ్ఞాపకార్థం తో వారి కుమారుడు ఉమ్మడి యోగానంద రెడ్డి,అనురాధ దంపతులు, మనవళ్ళు, మనవరాలు ఉమ్మడి శ్రీనివాసులు రెడ్డి,ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి ముని మనవళ్లు, మనవరాల్లు కుటుంబ సభ్యులంతా కలిసి వృద్ధాశ్రమంలో అవ్వ తాతలకు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లు వెంకటరమణ, శివారెడ్డి, బంటు, కొండా వెంకట శివ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ స్ఫూర్తితో ప్రభుత్వ పాలన సాగుతోంది

▸▸ మొదటి పేజీ తరువాయి



పారిశుధ్య కార్మికులు, అధికా రులు, విద్యార్థులు భారీ స్థాయిలో హాజర య్యారు. పాఠశాలలో విద్యార్థులు ప్రజాప్రతినిధులకు, కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు. జాతీయ జెండా ప్రతిరూపాన్ని భారీ స్థాయిలో ఏర్పాటు చేసి ఆకట్టుకున్నారు. పారిశుధ్య సేవల్లో కీలకంగా ఉన్న క్లాప్ మిత్రలను శాలువా, పూలమాలతో సత్కరించి.. ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత దేశాన్ని స్వచ్ఛతగా ఉంచేందుకు సచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. సెప్టెంబర్ 17నుంచి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ప్రజలకు అవగాహన కల్పిస్తోందని సునీత అన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛతా హీసేవా కార్యక్రమంలో జిల్లాకు ప్రథమ స్థానం రావడంపై ఆమె ప్రసంశలు కురిపించారు. జిల్లా కలెక్టర్ కృషితో పాటు ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే ఇది సాధ్యమైందన్నారు. మన రాష్ట్రం బాగుండాలంటే ముందుగా ఇంటి నుంచి పరిశుభ్రత అన్నది ముఖ్యమన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ స్వచ్ఛత వైపు అడుగులు వేయా లన్నారు. మరోవైపు గాంధీజీ స్ఫూర్తితో ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నార న్నారు. గాంధీ గారు కలల కన్న విధంగా గ్రామ స్వరాజ్యం కోసం కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తోందని సునీత అన్నారు.



# ఫ్రాడ్ గురు!!

▸▸ మొదటి పేజీ తరువాయి



భూమి కబ్జా చేసాడని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు..ఆ కార్పొరేటర్ భర్త పై నమోదైన ఎఫ్ఐఆర్...



నిజమైన హక్కుదారులకు జిల్లా కోర్టు ఇచ్చిన కామన్ ఆర్డర్



## తాజాగా రూ.11 కోట్ల విలువైన స్థలానికి డూప్లికేట్ పత్రాలు

అనంతనగరంలోని బళ్ళారి రోడ్డు టీవీఎస్ షోరూం ఎదురుగా శోత్రియం భూమి భూ హక్కుదారుడైన గొల్లపల్లి సీతారామయ్య ఆయన తమ్ముడికి రాసి ఇచ్చిన భూమిని 46 సెంట్లు, మూడు ప్లాట్లు,మూడు బిట్లు గా 1952 లోనే అమ్మేశాడు. ఇక్కడ కొనుగోలు చేసిన వారు కూడా నగరంలో మంచి పేరు ఉన్నవారే. అలాంటి భూమిని 2017 లో సీతారామయ్య అమ్మేసిన భూమిని ఆయన కొడుకు ద్వారా ఎలా కోర్టులో రిజిస్ట్రేషన్ చేసుకుంటాడు అన్నది ఇక్కడ తిరకాసు. ఇలా ఈ కార్పొరేటర్ భర్త చేసిన భూమాయలు చాలానే ఉన్నాయి, ఇదే కాక బాంబే బేబీ కథలన్నింటినీ కూడా "మేజర్ న్యూస్" వివరించే ప్రయత్నం చేస్తుంది.



### టచ్ చేస్తే ఓ 25 భూమాయలు ఇలా వెలుగులోకి..

ఒసర్వే నెంబర్ 119- 1 కురుగుంట, సర్వే నెంబర్ 207, 208, సర్వే నంబర్ 216 రాచన్నపల్లి పొలం లో వెంచర్ వేసిన అశ్వత్ నారాయణతో కలిసి ప్లాట్లను రోడ్లను అన్ని సర్ది రెండు మూడు ప్లాన్లు మార్చి డబ్బులు దండుకోవడం, సర్వే నంబర్ 10 ,11, 101 కక్కలపల్లి పొలంలో నాలుగు సెంట్లు ప్లాట్లను మూడు సెంట్లుగా మార్చి కొన్ని ప్లాట్లను డబల్ రిజిస్ట్రేషన్ చేసి అక్కడ కూడా ప్రజలను బెదిరించి డబ్బులు దండుకోవడం, 125/3 పాపంపేట పొలంలోని శోత్రియ భూమిలో గొల్లపల్లి కుటుంబీకులకు సంబంధించిన 45 సెంట్లు భూమిని ఇద్దరికీ విక్రయించగా అది 30 మరియు 15 సెంట్లు అందులోని 30 సెంట్లు నగరంలోని ఒక పెద్ద కుటుంబానికి చెందినది మిగతా 15 సెంట్లు వైశ్యులకు సంబంధించి బెంగళూరులో స్థిరపడగా ఎవరూ లేరు అనే ఉద్దేశంతో తండ్రి అమ్మిన ఆస్తిని కొడుకు అమ్మేడనే ఫేక్ అగ్రిమెంట్ చూపించి కోర్టు ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది. 125/3 పాపంపేట పొలంలోని శోత్రం భూమిలో ఒక పేద కుటుంబానికి చెందిన గ్యాస్ నాగరాజు సంబంధించిన 7.5 సెంట్లు, అతనికి చెందిన ఇద్దరు కుమారులలో ఒక మతిస్థిమితం లేని కుమారునితో ఫేక్ సంతకాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవడం దానికి తెలిసి స్థానికంగా ఉన్న ఏరియాలోనే పెద్ద గొడవ కూడా జరిగిందని తెలిసింది. సర్వే నంబర్ 30/1ఎ,1బీ కక్కలపల్లి గ్రామ పొలంలోని ఒక పేద ఎస్సీ కులానికి చెందిన వ్యక్తికి సంబంధించి మూడు సెంట్ల ప్లాటును డబుల్ రిజిస్ట్రేషన్ చేయించి బెదిరించడంతో నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో దీనిపై పోలీసు వారు సమగ్ర విచారణ జరిపి ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయడం జరిగింది. 203,204 రాచానపల్లి అశ్వర్థ నారాయణప్ప, బొట్టు రామచంద్ర కు సంబంధించినది, కక్కలపల్లి సర్వేనెంబర్ 10,11,101 శ్రీ కృష్ణారెడ్డి కి సంబంధించినది, పాపంపేట 9-1, 9-2, 10,11 హీరో రామాంజనేయులు కు సంబంధించినది , అదే పాపం పేటలోని 13, 15, 2 లోని అయ్యప్ప లేఅవుట్, పరిమల్ లేఔట్, సర్వే నెంబర్ 164 శాంతి లేఅవుట్, అదేవిధంగా పాపంపేటలోని 9/3, 9/8, 9/9 హీరో రామాంజనేయులు కు సంబంధించిన 40 సెంట్లు,, రాచనపల్లి సర్వేనెంబర్ 129 లో ఒక ఎకరా పైగా కొత్త ఓనర్కి తెలియకుండా ఓ నాలుగు ప్లాట్లు విక్రయం, రాచనాపల్లి 192/3 కుమ్మర నరసింహులు , ప్రసన్నాయిపల్లి పొలం సర్వేనెంబర్ 374, ప్లాట్ నెంబర్ 16 సెకండ్ ఓనర్తో చేయించుకున్నాడు. సర్వే నెంబర్ 101 కక్కలపల్లి పొలంలో 14,15,89లో డాక్యుమెంట్ కాదని మీకు లేదని చేయించుకున్నాడు. సర్వేనెంబర్ 125-3లో 15 సెంట్లు ఫేక్ ఓనర్ తో చేసుకున్నాడనీ, ఎస్బిఐ బ్యాంకు పక్కన ఓ 15 సెంట్లు కాపు రామచంద్రారెడ్డికి అమ్మాడని అది కూడా డబల్ ఎంట్రీ,, సర్వేనెంబర్ 1-1లో ఓ 30 సెంట్లు అశ్వత్ రెడ్డి లేఔట్ లో, సర్వేనెంబర్ 125౹3లో ఓ మతిస్థిమితం సరిగా లేని వ్యక్తితో 5సెంట్లు చేయించుకుని కాజేశాడు. సర్వే నెంబర్ 159 నారాయణపురం పొలంలో ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే.. ఎక్కువ శాతం ఓనర్లకు తెలియకుండా ఎక్కడో ఉన్న వారి స్థలాలు టార్గెట్ చేయడం ఒక ఎత్తు అయితే, వారి స్థలాల్లో ఒక రకమైన పూజలు (ప్రాణం లేని జీవాలను పూడ్చడం ఎముకలు) చేయించి కాజేసినవి కోకొల్లలే.



సొంత మామతో కార్పొరేటర్ భర్త రిజిస్ట్రేషన్ చేసుకున్న పత్రాలు.

# ప్రతిపక్ష నేతలపై అధికార కక్ష!?

ప్రతిపక్ష నేతలపై అధికార పక్ష అధినేతలు కక్ష సాధిస్తున్నారా.. వారిని అన్ని విధాల ఇబ్బంది పెట్టేందుకు రాజకీయ కక్ష సాధింపు సాధిస్తున్నారా..? ప్రజల్లో వారిని హేళన చేసేందుకే వారికున్న హక్కులను కాల రాస్తున్నారా అంటే అవుననే అంటున్నారు వైసీపీకి చెందిన ప్రతిపక్ష నాయకులు.

## మేయర్, జడ్పీ చైర్ పర్సన్‌కు గన్‌మెన్ల తొలగింపుపై సర్వత్రా విమర్శలు

### అర్బన్ ఎమ్మెల్యే గన్మెన్లను వెనక్కి పంపడంపై భిన్నవాదనలు



"కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక మునుపు గతంలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఎలాంటి రాజకీయ కక్ష సాగింపులకు తాము పాల్పడమని చెప్పి ప్రస్తుతం అదే పనిలో ఉన్నట్లు కనిపిస్తోంది."

**అనంతపురం, మేజర్ న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అనంతపురం నగర ప్రథమ పౌరుడు మేయర్ మహమ్మద్ వసీం సలీం, జిల్లా ప్రథమ పౌరురాలు బోయ గిరిజమ్మకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారి హక్కులను కాలరాస్తూ, ప్రోటోకాల్ ను అటక ఎక్కించి వారి రక్షణ విస్మరించేలా గన్మెన్లను తొలగించేశారు. ఈ వ్యవహారం అంతా చూస్తున్న వారికి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు ప్రస్తుత దిగిందా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇందుకు ప్రధాన కారణం పార్టీలను పక్కన పెడితే జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మది అటు ఎమ్మెల్యే ఇటు ఎమ్మెల్సీల కంటే ప్రోటోకాల్ పరంగా వారి కంటే వీరి స్థాయి అధికమనే చెప్పవచ్చు. నామినేటెడ్ ప్రోటోకాల్ పరంగా వీరికి తప్పనిసరిగా గన్మెన్లను కేటాయించాల్సి ఉంది. సాధారణ ఎన్నికల నేపథ్యంలో వీరికి అందించిన గన్ మెన్లను తొలగించిన అనంతరం నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారికి అందించాల్సిన ప్రోటోకాల్ విధానాలను పూర్తిగా విస్మరించేశారు. నేడు ఫ్యాక్షన్ పరంగా ప్రాణ హాని ఉన్న నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అతనికి కేటాయించిన నేపథ్యంలో ప్రస్తుత ఎమ్మెల్యే తనకు కేటాయించిన గన్మెన్లను వెనక్కి తీసుకోండి అని చెప్పడంతో జిల్లా వ్యాప్తంగా ఈ వ్యవహారం చర్చనీ యాంశంగా మారింది. గత ప్రభుత్వ అధికారం లో ఉన్న సమయంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ తాము ఎలాంటి రాజకీయ కక్షలకు తావు ఇవ్వమని స్పష్టం చేశారు. అయితే ప్రస్తుతం వారు వ్యవహరిస్తున్న తీరుపై అటు ప్రజా స్వామ్యవాదులు, అధికార నామినేటెడ్ పదవులలో ఉన్న వారి అభిమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ప్రథమ పౌరురాలు, నగర ప్రథమ పౌరుడు వారిపై ఎలాంటి హాని జరిగిన దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారని వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే హక్కు ప్రస్తుత ప్రభుత్వానికి ఎవరు అందించారనీ పలువురు అనంత ప్రజానీకం ప్రశ్నిస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా అనేక విమర్శలు ప్రతి విమర్శలు కోనసాగుతున్నాయి.



## బడుగులు అయినందుకేనా.. బలహీనులుగా మార్చే కుట్రనా?

ఆమె ఒక ఆడపడుచు, అందులోనూ ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక, కళ్ళ ముందు అన్యాయం జరిగితే నిర్మొహమాటంగా నిలదీస్తుంది. అంతటి మహిళ, అది కూడా బడుగు బలహీన వర్గాల కులానికి చెందిన మహిళ రాజకీయంగా ఎదిగి తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా ఎదుగుతున్న అనంత ఆడపడుచుకు అధికారం ఉండగానే రక్షణ లేకుండా గన్మెన్లను తొలగించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అదేవిధంగా నగర ప్రథమ పౌరుడు మేయర్ వసీమ్ విషయంలో కూడా కూటమి ప్రభుత్వం వివక్ష ధోరణి అవలంబిస్తున్నదని జిల్లాలోని యావత్ మైనార్టీలు ఆగ్రహంగా ఉన్నారని తెలిసింది. మరి ఇప్పటికైనా వీరి రక్షణ విషయంపై కూటమి ప్రభుత్వ ఆలోచన ధోరణిలో మార్పు వస్తుందా లేదా వేచి చూడాలి.

## శింగనమల ఎంపీడీఓ నిర్మలకుమారికి ఘన సన్మానం



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల ఎంపీడీఓ నిర్మలా కుమారి ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారా యణ, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యం లో బుధవారం ఘనంగా సన్మానించారు. కళ్యాణదుర్గం రోడ్డు కక్కలపల్లి కాలనీలోని సెయింట్ ఆన్స్ స్కూల్ లో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ పార్థసారథి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ,రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తదితరులు ఎంపీడీఓ నిర్మలా కుమారిని సత్కరించి అభినందించడం జరిగింది. శింగనమల మండలంలో ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న నిర్మలా కుమారి ని జిల్లా జ్యూరీ కమిటీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు చేసిన స్వచ్ఛతా హీ సేవ- 2024 కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచినందుకు ఎంపీడీఓ నిర్మల కుమారిని శాలువాతో వారు సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు

**- పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమోఘం ఎంపీడీవో మునెప్ప**



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని చెత్త నుండి సంపద కేంద్రం వద్ద బుధవారం మహాత్మా గాంధీ గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రామసభ నిర్వహిం చారు. జాతిపిత పిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను పంచాయతీ కార్యదర్శి చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో స్వచ్ఛత మీసేవ కార్యక్రమం మండల కేంద్రంలో దాదాపు 15 రోజుల పాటు ఎంతో విజయవంతంగా చేపట్టడంలో పారిశుద్ధ్య కార్మికులు కృషి వెలకట్టలేనిదని పంచాయతి కార్యదర్శి చంద్రశేఖర్ కొనియాడారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో మునెప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందరికీ ఆరోగ్యం అందించాలనే ఉద్దేశంతో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు దాదాపు 15 రోజులు పాటు తమ కుటుంబ సభ్యు లను వదిలి ప్రజా రోగ్యం కోసం విశేష కృషి చేశారన్నారు. అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పంచా యతీ పారిశుద్ధ్య కార్మికులకు దృశ్యా లతో సన్మానించారు. ప్రజలు కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి స్వచ్ఛ హి సేవ కార్యక్రమాన్ని ప్రతిరోజు వారి వారి చుట్టు పక్కల పరిసర ప్రాంతాల్లో ఇంటివద్ద పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, కాలుష్య నివారణ ఎంతో ముఖ్యమని గ్రామంలో ఏ సమస్య ఉన్నా కూడా తమ దృష్టికి తీసుకురా వాలని ప్రజలను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి చంద్ర, సర్పంచ్ షబ్బీర్, పరిశుద్ధ కార్మికులు కార్మికులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఐసిడిఎస్ దినోత్సవం

తనకల్లు,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని అంగనవాడి-5 కేంద్రం లో బుధవారం ఐసి డిఎస్ సూపర్వైజర్ జయమ్మ ఆధ్వర్యంలో సమీకృత శిశు అభివృద్ధి పథకం దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ఐసిడిఎస్ సూప ర్వైజర్ జయమ్మ మాట్లాడుతూ మహిళ, శిశు అభివృద్ధి శాఖ 1975 సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యంగా పేద పిల్లలకు పేద మహిళలకు పౌష్టిక రమైన ఆహారము అందించాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల అనుసంధానంతో అంగనవాడి కేంద్రాల వ్యవస్థను ప్రవేశపెట్టిం దన్నారు. అనంతరం అంగన్వాడీ కార్యక ర్తలకు సహాయకు రాలకు విధులు పట్ల పలు సూచనలు సలహాలు అందిం చారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడి కార్యకర్తలు కెవి రమాదేవి, నాగర త్నమ్మ, నూరిత, వెంక టమ్మ, మాధవి, మంజుల, రమాదేవి, రమణమ్మ, సహాయ కురాలు సుగుణమ్మ, ప్రభావతి, సరస్వతి తిమ్మమ్మ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో ఎండలోనే విద్యార్థులు!!

**- గంటకు పైగా ఎండవేడిమి తట్టుకోలేక విద్యార్థుల అవస్థలు**
**- కనీసం టోపిలు, తాగునీరు అందించని అధికారులు**
**- కార్యక్రమం విజయవంతంపై ఉన్న శ్రద్ధ విద్యార్థులపై ఏది?**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలం పరిధిలోని కళ్యాణదుర్గం రోడ్డులోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో బుధవారం నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం లో ఎండ వేడిమి తట్టుకోలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం 9 :15 నిముషాల నుంచి దాదాపు 10:30 గంట వరకు దాదాపు గంటకు పైగా చెమటలు తుడుచుకుంటూ మరోవైపు కళ్లు చమరుస్తూ విద్యార్థులు నిలబడ్డారు.కొందరు విద్యార్థులైతే వేడిమి తట్టుకోలేక, నిలబడలేక అక్కడే నేలపై కూర్చున్నారు.పరిసరిరాల పరిశుభ్రతపై అవగాహన కోసం ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛతా హీ సేవా మంచి ఉద్దేశమే అయినప్పటికి ఇక్కడ విద్యార్థులకు కనీస సౌకర్యాలు టోపిలు, తాగునీరు అందించకుండా ఎండలోనే దాదాపు



గంటన్నర పాటు నిలపెట్టడమే విమర్శలకు తావిస్తోంది. కొంత మంది విద్యార్థులు ఇంటి నుంచి తెచ్చుకున్న వాటర్‌బాటిళ్లతోనే నీరు తాగుతూ ఎండలోనే నిల్చోన్నారు. ఎండలో నిలబడిన విద్యార్థులకు వాటర్ ప్యాకెట్లను కూడా అందించలేదు. చివరకు అక్కడికి వచ్చిన అధికారులు, పెద్దలు, ప్రజాప్రతినిధులు, పారిశుద్య కార్మికులందరు సైతం ఎండ ఎడిమి తట్టుకలోక అక్కడే ఏర్పాటు చేసిన షామియానాలోనూ, చెట్ల కింద కూర్చోగా, పలువురు నిలడ్డారు. కానీ విద్యార్థులు మాత్రం నీరు,నీడ లేకపోవడంతో ఎండలోనే కారుతున్న చమటలను తుడుచుకుంటూ వారు పడుతున్న అవస్థలను అక్కడి వచ్చిన వారే చూసి జాలిపడ్డారు. అధికారులు ఇచ్చిన అరకొర స్వచ్ఛతా హీ సేవ టోపిలు కేవలం కొంత మంది విద్యార్థులకే సరిపోయాయి. ఇంకా చాలా మంది విద్యార్థులు టోపిలు అందకపోవడంతో ఎండకు అల్లాడిపోయి ఎప్పుడు క్లాసు రూమ్‌లో పంపిస్తారోనని వేచిచూస్తూ నిలబడలేక నిలబడ్డారు. అయితే ఏర్పాట్లను చేసిన, పర్యవేక్షించిన అధికారులు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం విజయవంతంపై పెట్టిన శ్రద్ధ ఎండలు తీవ్రత దృష్ట్యా విద్యార్థులపై శ్రద్ధ పెట్టకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- కలెక్టర్ టీఎస్ చేతన్**



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలోని ప్రతి గ్రామాన్ని స్వచ్ఛత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి మండల పరిధిలోని కప్పలబండలో గ్రామ సర్పంచ్ పెద్దన్న ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛత హి సేవ ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ టిఎస్ చేతన్, జిల్లా పంచాయతీ ఇంచార్జ్ అధికారి శివకుమారి, మండల ప్రత్యేక అధికారి శుభదాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ అందించిన స్ఫూర్తితో ప్రతి గ్రామాన్ని స్వచ్ఛత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని సాగించవచ్చునన్నారు. గ్రామానికి శుభ్రంగా తీర్చిదిద్దడంలో గ్రామస్తులు భాగస్వామ్యం కావడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో గ్రీన్ అంబాసిడర్ గా మండలాల్లో ఉత్తమ సేవలు అందించిన పారిశుద్ధ కార్మికులను, ఎంపీడీవోలను, ఈవో ఆర్డీలను కలెక్టర్ సత్కరించారు. సెప్టెంబర్ 13 నుంచి అక్టోబర్ 1 వరకు పలు గ్రామాలలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, జిల్లాలో 2000 మంది క్లబ్ మిత్రులకు, వారి కుటుంబాలకు ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగిందన్నారు. గత 16 రోజులుగా జిల్లా వ్యాప్తంగా పరిశుభ్రత, పారిశుద్ధ్యం పై అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులతో ర్యాలీలు, మానవహారాలు నిర్మించడం జరిగిందన్నారు. 32 మండలాలకు సంబంధించిన పారిశుద్ధ కార్మికులకు, ముగ్గురు ఎంపీడీవోలకు, ఐదు మంది పంచాయతీ సెక్రెటరీ లకు, కళాకారులకు కలెక్టర్ మెమొంటోలు అందజేసి సన్మానించారు.

## కానిస్టేబుల్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ

**- జాతీయ స్థాయి యోగ విభాగంలో కాంస్య పతకం సాధించిన జిల్లా మహిళా కానిస్టేబుల్**

**- సాధించిన పతకాన్ని ధరింపజేసి సత్కారం చేసిన జిల్లా ఎస్పీ**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయి యోగ విభాగంలో కాంస్య పతకం సాధించిన జిల్లా మహిళా కానిస్టేబుల్‌ను జి.దీపను జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు. చత్తీఘడ్ రాష్ట్రం భిలాయి పట్టణం అగ్రసేన్ భవన్ లో సెప్టెంబరు 23 నుండి 27 వ తేదీ వరకు ఆల్ ఇండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ నందు యోగ విభాగంలో పోటీలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ కు మొత్తం19 పథకాలు వచ్చాయి. అందులో లిఆర్టిస్టిక్ యోగ గ్రూపు ( వయస్సు 35 %శీ% 45 )మహిళ విభాగంలో అనంతపురం మహిళ పోలీసు స్టేషన్ కు చెందిన జి. దీప మూడవ స్థానంలో నిలిచారు. మహిళా విభాగంలో కాంస్య పథకాలు సాధించారు. జి.దీపకు సాధించిన పతకాన్ని ధరింపజేసి ఎస్పీ గారు ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో సత్కారం చేశారు. అదేవిధంగా గుంతకల్లు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ కు చెందిన ఎస్. పులి బాబు ఆర్టిస్టిక్ గ్రూపు పురుషుల విభాగంలో (వయస్సు 28 - 35) ఐదవ స్థానంలో నిలిచారు. ట్రెడిషనల్ యోగాసన పురుషుల విభాగంలో (వయస్సు 35 - 45 ) అనంతపురం డి. టి .సి. కి చెందిన ఎం.చలపతి 15 వ స్థానంలో నిలి చారు. వీరిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి. రమణమూర్తి, ఎస్బీ సి.ఐ లు ధరణీ కిశోర్, క్రాంతికుమార్, ఆర్ఐ రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఐ జాఫర్, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

# అట్టహాసంగా గాంధీ జయంతి వేడుకలు

**- మంత్రి సవితమ్మ, కమీషనర్ జి శ్రీనివాసులు**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** అక్టోబర్ 2 భారతదేశ జాతిపిత అయినటువంటి మహాత్మా గాంధీ 155వ జన్మదిన వేడుకలను పెనుకొండ నగర పంచాయతీ నందు ఎస్. సవితమ్మ, రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మాత్యులు, పెనుకొండ నగర పంచాయతీ కమిషనర్ జి శ్రీనివాసులు, ఎంఎస్సీ, బిఈడి ఆధ్వర్యంలో గాంధీ జన్మదిన వేడుకలను చాలా హట్టహాసంగా జరిపారు. మరియు స్థానిక గాంధీ సర్కల్ నంధు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమలలు వేసి ప్రజలతో ఎస్. సవితమ్మ, రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మాత్యులు ప్రసంగిస్తూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం సంబంధించి విశిష్టతను గాంధీ భావజాలాన్ని అందరూ అలవర్చుకోవాలని భారత దేశ ప్రజలందరూ స్వచ్ఛత గురించి ప్రతిరోజు ఆలోచన చేయాలని వారానికి ఒక గంట అలాగే సంవత్సరానికి 100 గంటలు స్వచ్ఛత గురించిన కార్యక్రమాలు చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషిచేసి ప్రకృతి విపత్తులనుండి. ఈ ప్రపంచాన్ని కాపాడాలని, అలాగే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచి ఎటువంటి రోగాలు ప్రకృతి విపత్తులు లేనివిధంగా తీర్చిదిద్దాలని క్లీన్ పెనుకొండను గ్రీన్ పెనుకొండ అనే నినాదాన్ని నిజాం చేయాలని ఈ సందర్భంగా నివిధించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికార పార్టీ పట్టణ అధ్యక్షులు మరియు ఇతర నాయకులు మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు, పోలీసు శాఖ వారు మరియు పెనుకొండ నగర పంచాయతి పరిధిలో గల ప్రజలు పాల్గొన్నారు.

# టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద గాంధీ 155 వ జయంతిని పురస్కరించుకొని మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అలాగే మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్, పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్ రెడ్డి, బాలకృష్ణ చౌదరి ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, పార్లమెంట్ మైనార్టీ కార్యదర్శి అజ్మతుల్లా, టిడిపి జిల్లా కార్యదర్శి బీరే వేణుగోపాల్ రాయల్, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, నిమ్మల శ్రీధర్, రాజారెడ్డి, నరసింహులు, శ్రీనివాసులు, సుబ్బరాయుడు, గాండ్ల ఆంజనేయులు, ముద్దలా వెంకట రమణ, సోమశేఖర్, లక్ష్మీ నరసు, కిషోర్ రాయల్, బొబ్బిలి రామ మోహన్, జన సేన సురేష్, సంతోష్ కుమార్, ఎల్ ఎన్ నారాయణ స్వామి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం

**- యస్ఐ రమేష్ బాబు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** యువత క్రీడలలో పాల్గొని స్నేహపూర్వకంగా ఆటలాడుకుంటే మానసికోవలసం కలుగుతుందని ఎస్సై రమేష్ బాబు పేర్కొన్నారు బుధవారం మండల కేంద్రంలో క్రికేట్ టోర్ని ప్రారంభం సందర్భంగా ఎస్‌సిఎ ఆధ్వర్యంలో, జనసేన కన్వీనర్ జబీవుల్లా సమక్షంలో ఈ టోర్ని ఘనంగ ప్రారంభం అయింది. ప్రారంభోత్సవానికి ముఖ్యులుగా స్థానిక యస్ ఐ రమేష్ బాబు, హిందుపురం పార్లమెంటు తేదేపా అద్యక్షులు నీరుగంటి చంద్రా లు హాజరై టోర్ని ప్రారంభించారు. క్రిడాకారులతో యస్ ఐ రమేష్ బాబు, చంద్రాలు మాట్లాడుతు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, ప్రతి ఒక్కరు శారీరక క్రిడలు ఆడి,ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. గెలుపు ఓటమి సహజమని, ఎవరు గెలిచిన, ఎవరు ఓడిన దాన్ని గేమ్ స్పిరిట్ గ తీసుకోవాలని, కక్ష్యలు, పోట్లాటలకు వెళ్ళకుండా, ప్రశాంతంగ స్నేహపూర్వకంగా క్రికెట్ ఆడుకోవాలన్నారు. మొదటి ఆటగాళ్లగా సాయినగర్, చెన్నాపురం టీంల క్రీడాకారులతో పరిచయం చేసుకుని టాస్ వేశారు, యస్ ఐ, నీరుగంటి చంద్రా బోలింగ్ వేయగ, యస్ ఐ రమేష్ బాబు బ్యాటింగ్ ఆడారు. ఈ టోర్ని కార్యక్రమంలో జబీవుల్లా, స్థల యజమాని సోమప్ప కుమారుడు దేవా, అనిల్, షారుక్, చెన్నాపురం అంజి, కొత్తపల్లి శ్రీనివాసులు, అఖిల్, బాలు, బాబా, సుధిర్ రెడ్డి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ విద్యా సంస్థలలో గాంధీ జయంతి వేడుకలు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాల, ఏస్ పి వి ఏం డిగ్రీ కళాశాలల్లో కళాశాలల ప్రిన్సిపల్స్ భక్తవత్సలం విజయలక్ష్మిల అధ్యక్షతన ఎన్ఎస్ఎస్‌పిఓ లు ఆజాద్, రఘునాథ రెడ్డి మరియు బాల మోహన్ ల పర్యవేక్షణలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వక్తలు ప్రసంగిస్తూ మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకల సందర్భంగా గాంధీ జీవిత విశేషాలను వివరించారు. శాంతి, అహింస సత్యమేవ జయతే ఆయుధాలుగా స్వాతంత్ర్యోద్యమాలు, సహాయ నిరాకరణ ఉద్యమాలతో అనేక మంది స్వాతంత్ర్య సమర యోధులకు ఆదర్శ మూర్తిగా నిలిచిన మహనీయుడు మహాత్మా గాంధీజీ అని కొనియాడారు. కార్యక్రమానికి ముందుగా మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతిని వెలిగించి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల విద్యార్థులు మరియు కళాశాల అధ్యాపకులు జునీద్ భాషా, నంద గోపాల్, అరవింద్, హరీష్, లక్ష్మి, నౌరీన్, దనమ్మ, సుహాసిని, శాంతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.




## మహాత్మునికి ఘన నివాళులు..



**రామగిరి మేజర్ న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ విద్యార్థులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశ ప్రగతి కోసం ప్రాణ త్యాగం చేశాడని, అహింసా మార్గం తోనే ఎన్నో విజయాలను సాధించవచ్చని నిరూపించిన గొప్ప మహాత్ముడు గాంధీజీ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అలాగే విద్యార్థులకు స్వీట్లను పంపిణీ చేశారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన ఆర్డీవో..



**రామగిరి మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా నూతన ఆర్ డి ఓ గా బాధ్యతలు తీసుకున్న మహేష్ బుధవారం రాప్తాడు శాసనసభ్యురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ ను, ధర్మవరం టీడీపీ ఇంచార్జి శ్రీ పరిటాల శ్రీరామ్ అనంతపురంలోని నివాసంలో గౌరవపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యేను కలిసిన సబ్ ఇన్స్పెక్టర్



**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్** చెన్నేకొత్తపల్లి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న సత్యనారాయణ రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ అనంతపురంలోని నివాసంలో గౌరవపూ ర్వకంగా కలవడం జరిగింది.

## ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా నగర సంకీర్తన

**- జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు అడ్డగిరి శ్యామ్ కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో జరిగిన అపవిత్రం కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా పట్టణములో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి ఆదేశాల మేరకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని పాండురంగ స్వామి ఆలయం నుండి దుర్గమ్మ ఆలయం వరకు నగర సంకీర్తన కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ నగర్ లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించ అర్పించడం అయినదని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు అడ్డగిరి శ్యాం కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీపీ చంద్రశేఖర్ మృతి పట్ల
# మాజీ మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి



**రొద్దం, మేజర్ న్యూస్ :** బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిధిలోని రొద్దం మండల ఎంపీపీ చంద్రశేఖర్ హస్పిటల్లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి మాలగుండ్ల శంకర్‌నారాయణ చంద్రశేఖర్ మృతి జీర్ణించుకోలేనిదని, చంద్రశేఖర్ నియోజకవర్గంలో పార్టీ అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన వ్యక్తి అని ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. అదే విధంగా రొద్దం మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఎంపీపీ చంద్రశేఖర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## గాంధీ చిత్రపటం ఊరేగింపు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మండల పరిధిలోని యనమల పల్లి గ్రామంలో గాంధీజీ చిత్రపటాన్ని పలువురు రిటైర్డ్ ఉద్యోగులు బుధవారం ఊరేగింపు నిర్వహించారు. రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థకు చెందిన రాజా మెడికల్స్ హెల్ప్ లైన్, కే రాజా, రిటైర్డ్ ఉపాధ్యాయుడు వెంకటరత్నం యనమల పల్లి గ్రామంలోని వీధి వీధిలో గాంధీజీ చిత్రపటాన్ని ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా సైకిల్ రిక్షాలు గాంధీజీ చిత్రపటాన్ని అలంకరించి గ్రామస్తులు యువకులు , జాతీయ గీతాలను ఆలపిస్తూ వీధులలో చిత్రపటం ఊరేగించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ కి జై అని నినాదాలు చేశారు.

## పాఠశాల ఆవరణంలో స్వచ్ఛత సేవ



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఉన్నత ఆవరణంలో మాజీ సైనికో ఉద్యోగి మహానంద ఆధ్వర్యంలో పరిశుభ్రత వైపు ఒక అడుగు, అనే కార్యక్రమాన్ని చేపట్టి పాఠశాల ఆవరణాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు పుట్టపర్తి గ్రామీణ మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ముద్దుల మహానంద ,డాక్టర్ రాఘవేంద్ర బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు హరికృష్ణ ఎస్టీ మోర్చా అధ్యక్షుడు శివానంద రూరల్ మీడియా అధ్యక్షుడు మురళి నాయక్ డాక్టర్ విక్రమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతరత్న మొదటి గ్రహీత. మహనీయులు. స్వాతంత్ర సమరయోధుడు. జై జవాన్ జై కిసాన్ నినాదాల త్యాగమూర్తి. శ్రీ లాల్ బహుదూర్ శాస్త్రి, మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పెడపల్లి పంచాయితీ, ప్రభుత్వ పాఠశాల చుట్టు పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కార్యాలయాల ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు.

## డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు




కదిరి, మేజర్ న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పట్టణం లోని రాణి పేట స్కూల్లో ఉన్న గాంధీజీ విగ్రహానికి డిటిఎఫ్ నాయకులు పూలమా లలు వేసి నివాళు లర్పించారు.రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జీవో 117 ని రద్దు చేయాలని మాతృ భాష మాధ్యమం అమలు కొరకు నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి షర్ఫోద్దీన్, జిల్లా అధ్యక్షులు గౌస్ లాజమ్ మాట్లాడుతూ జీవో 117 రద్దు చేయాలని ఆంగ్ల భాష మాధ్యమంతో పాటు మాతృభాషా మాధ్యమును యధావిధిగా కొనసాగించాలని ఉద్యోగ ఉపాధ్యాయు లందరికీ పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని, ఐఆర్(మధ్యంతర భృతి) ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న ఆర్థిక బకాయాలను చెల్లిం చాలని, మున్సిపల్ ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని సీనియర్ హెచ్ఎం లకు అర్బన్ ఎంఈఓ అవకాశం కల్పించా లని పిఎఫ్ సౌకర్యం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి మౌలాలి, నాగరాజు, రామకృష్ణ, ఈదుళ్ల వెంకట చలమయ్య, నజీర్ భాష, సాకే నరేంద్ర, షబ్బీర్, వీరారెడ్డి, అతావుల్లా, సోమశేఖర్ నాయక్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో అంజినప్పకు అవార్డు

కదిరి మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ జయంతిని పురస్కరిం చుకొని బుధవారం స్వచ్ఛత హి సేవ లో భాగంగా స్వచ్ఛభారత్ దినోత్సవం నందు కదిరి రూరల్ మండల పూర్వపు ఎంపీడీవో అంజనప్ప శ్రీ సత్యసాయి కలెక్టర్ టీఎస్ చేతన్ చేతుల మీదుగా జిల్లా కేంద్రంలో అవార్డును అందుకున్నారు. కదిరి రూరల్ ఎంపీడీవోగా అంజినప్ప విధులు నిర్వర్తిస్తున్న సమయంలో చేపట్టిన స్వ చ్ఛ భారత్ కార్యక్రమం , మండల ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె ఎంపీడీవో అంజినప్పకు జిల్లా కలెక్టర్ సైతం అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు



**హిందూపురం మేజర్ న్యూస్:** మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా బుధవారం హిందూపురం పట్టణంలో గాంధీ చౌక్ లో తెలుగుదేశం నాయకులు గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజినప్ప, పట్టణ అధ్యక్షులు డి రమేష్ కుమార్,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జె పి కే రాము, కౌన్సిలర్ లు, తెలుగుదేశం మహిళలు, నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంజినప్ప మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జీవితం ప్రపంచానికి స్ఫూర్తిదాయకం.అహింసా మార్గంలో నడిచి విజయాన్ని సాధించవచ్చని ఆయన నిరూపించిన విధానం అనేకమందిలో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చింది. అదేవిధంగా జీవితాంతం విలువలకే కట్టుబడిన జన నేత లాల్ బహదూర్ శాస్త్రి అంటూ చేతిలో దేశ ప్రధాని,కేంద్ర హోంశాఖ మంత్రి వంటి అత్యున్నత పదవులు ఉన్నా..ఎలాంటి హంగులు,ఆర్భాటాలకు పోకుండా ఊపిరి ఉన్నంత కాలం అతి సాధారణ జీవితమే గడిపిన ఒక మహా నేత లాల్ బహదూర్ శాస్త్రి అంటూ ఆయన కొనియాడారు. అనంతరం డి.ఈ.రమేష్ మాట్లాడుతూ గాంధీకి "మహాత్మా" బిరుదును రవీంద్రనాథ్ ఠాగూర్ ఇచ్చారు.ఒకసారి గాంధీ ఠాగూర్‌ను "నమస్తే గురుదేవ్" అని సంబోధించగా,ఠాగూర్ "నేను గురుదేవ్ అయితే మీరు మహాత్ముడు"అని బదులిచ్చారంటూ తెలిపారు. గాంధీజీ ఒకసారి రైలు దిగుతుండగా గాంధీ కాలికి ఉన్న ఒక చెప్పు ట్రాక్ మీద పడిపోయింది.వెంటనే ఆయన మరో చెప్పును కూడా పడేశారు.దాని వెనుక ఉద్దేశ్యం ఏమిటంటే ఎవరికైతే ఒక చెప్పు దొరికితే,ఆ వ్యక్తికి రెండో చెప్పు కూడా ఉపయోగపడాలనే మంచి ఉద్దేశం కలదు అంటూ ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

## దొన్నికోటలో స్వచ్ఛ భారత్ కార్మికులకు ఘన సన్మానం



నల్లమాడ, మేజర్ న్యూస్: గ్రామాలలో పారి శుధ్యం మెరుగుపరిచేందుకు శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికులకు గాంధీ జయంతి సందర్భంగా దొన్నికోటలో సర్పంచ్ రావినేని సరస్వతి పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలు నిర్వహించి. వారికి ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ పంచాయతీలో దొన్ని కోట పంచాయతీలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలు అమ లులో భాగంగా గత పది రోజులుగా నిర్వ హించిన కార్య క్రమాలలో పంచా యతీ పారిశుధ్య కార్మికులు పారిశు ధ్యని మెరుగుపరిచేందుకు ప్రతినిత్యం కృషి చేయడం అభినందనీయమన్నారు. స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలలో భాగంగా జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతు లను ప్రధానం చేశారు. అనంతరం దొన్నుకోట పంచాయతీ గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహించిన రామ్మోహన్ కదిరి మండలానికి బదిలీ కావడంతో ఆయనను కూడా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి.అమర్నా థరెడ్డి, మండల ఎంఆర్సి కోఆర్డినేటర్ గంగాధర్, వైసి గంగు లప్ప, నాగరాజు నాయుడు, బిజెపి గంగులప్ప, ఉపాధ్యాయులు గ్రామస్తులు ఉన్నారు.

## వైద్య ఖర్చులకోసం ఆర్థిక సాయం

ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నానబాల రామాంజ నేయులు ఊపిరి తిత్తుల వ్యాధితో బాధపడుతున్నారు. విషయాన్ని తెలుసు కున్న పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి రామాంజనేయులు కుటుంబాన్ని ఫోన్ ద్వారా వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తా నని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా తిరుపతి రుయా హాస్పిటల్ నందు వైద్యం చేయుచుకునేందుకు వెళ్లేందుకు తమ వంతు ఖర్చులకు టిఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షులు నిజాం ద్వారా 5000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సౌదీ నాగరాజు, మీ సేవ సుధాకర్ పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు



హిందూపురం మేజర్ న్యూస్: నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా లేపాక్షి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పఠాన్ సద్రుద్దీన్ ఖాన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. లేపాక్షిలోని కంచి సముద్రం కూడలిలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింసా పద్ధతిలో స్వాతంత్ర ఉద్యమాన్ని నిర్వహించి భారతదేశానికి స్వాతంత్రం తీసుకువచ్చేందుకు చేసిన పోరాటాలను కొనియాడారు. గాంధీ నమ్మిన సిద్ధాంతానికి మనమందరం కట్టబడి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబా, వసీం, జబీబుల్లా, బాబులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మహాత్మగాంధీ సేవలు మరువలేనివి

### – మాజీ టిడిపి ఎమ్మెల్యే ఈరన్న



మడకశిర, మేజర్ న్యూస్:మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవ మరువలేనిదని మాజీ ఎమ్మెల్యే ఈరన్న తెలిపారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో బుధవారం మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా తొలుతగా గాంధీజీ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గాంధీజి దేశ స్వాతంత్రం కోసం పోరాడిన తీరును ఆయన వివరించారు.గాంధీజి నూ దేశ స్వాతంత్ర్యం కోసం హింసను విడనాడి అహింస ద్వారానే దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడని ఆయన తెలిపారు. దేశ ప్రజలు ఆయన ఆశయాలను కొనసాగించి, బావి తరాల పౌరులు ఆయన అడుగుజాడ ల్లో నడవాలని ఆయన తెలిపారు..ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీలు అశ్వత్థమప్ప, ఆదినారాయణ , మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్,శ్రీనివాస్,కరియన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు

హీరేహాళ్ మేజర్ న్యూస్: మండలంలోని సోమలాపురం గ్రామ పంచాయతీలోని సచివాలయం నందు బుధవారం గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము ద్వారా గుర్తించవలసిన పనులు గురించి చర్చించడానికి గ్రామ సభ సమావేశమును ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీటీసీ మొండి మల్లిఖార్జున మరియు గ్రామ కార్యదర్శి, రాజు మరియు. టీ ఏ . నరసన్న మరియు, గ్రామ కమిటీ అధ్యక్షుడు శంకర్ సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు హాజరు అవ్వడం జరిగింది.



# సెయింట్ ఆన్స్ స్కూల్ లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం

## - కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీలు, జిల్లా కలెక్టర్, రాప్తాడు ఎమ్మెల్యే



**అనంతపురము మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండల పరిధిలోని కళ్యాణదుర్గం రోడ్ లో ఉన్న కక్కలపల్లి కాలనీలోని సెయింట్ ఆన్స్ స్కూల్ లో బుధవారం నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ పార్థసారథి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో రెండు వారాల నుంచి అందరూ చిత్తశుద్ధితో పాల్గొనడంతో అనంతపురం జిల్లాకి "స్వచ్ఛత మే జన్ భాగీధారి" అంటే పారిశుద్ధ్యంలో ప్రజల భాగస్వామ్యంలో మొట్టమొదటి స్థానం రావడం చాలా గర్వకారణం అన్నారు. ఇందుకు జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, స్వచ్ఛంద సంస్థలకు అందరికీ ఈ అవార్డుని అంకితం చేస్తున్నామన్నారు. 155 సంవత్సరాలకు ముందు ఇదే రోజున మన దేశంలో ఒక మహానుభావుడు జన్మించాలడని, అతను భారతదేశ గతినే మార్చేశాడని, దేశానికి అహింస, సత్యాగ్రహాల తో ప్రపంచ నాయకత్వాన్ని సాధించేందుకు మార్గ నిర్దేశం చేశారని, అతనే జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు. మహాత్మా గాంధీ జయంతి రోజున స్వచ్ఛతా హీ సేవ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని, స్వచ్ఛత, పరిశుభ్రత భావనలను మనం అనునిత్యం కలిగి ఉండాలన్నారు. మన ఇల్లు, పరిసరాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్ లు, రైల్వేస్టేషన్లు, ఇతర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అన్నారు. మనందరం పరిశుభ్రత వాలంటీర్ గా ఉందామని, మహాత్మా గాంధీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయాలను పాటిద్దాం అన్నారు. అనంతపురం ఎంపీ అంబికా అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మనందరినీ ఐక్యమత్యం చేస్తూ భవిష్యత్ కోసం స్వచ్ఛభారత్ నిర్మించుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, స్వచ్ఛ ఆంధ్ర నిర్మించుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం పాటుపడుతున్నాం ˊన్నారు. హిందూపురం ఎంపీ పార్థసారథి మాట్లాడు తూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆనాడు రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా స్వచ్ఛాంధ్రప్రదేశ్ అని నామకరణం చేసి అన్ని ప్రాంతాలు, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు, నీరు స్వచ్ఛంగా ఉండాలని ఆ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సత్యసాయి తాగునీరు ఇవ్వాలని కోరారు. అనం తపురం రూరల్ మండలం చాలా పెద్ద మండలం అని, పలు సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని పరిష్కరించాలన్నారు. విద్యార్థులంతా బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగస్తులు కావాలన్నారు. ఈ ప్రాంతానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాల న్నారు. పారిశుధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా క్లాప్ మిత్ర (పారిశుధ్య కార్మికులను) లను జిల్లా కలెక్టర్, ఎంపీలు, ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం కుందుర్పి కస్తూరిబా పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన వేస్టేజ్ తో బొమ్మల తయారీ స్టాల్ ను పరిశీలించి పిల్లలను వారు అభినందించారు. ఈ సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్

ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల


# సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకుని పోరాటాలు చేశారు

## - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్...



పుట్టపర్తి మేజర్ న్యూస్: సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం గాంధీజీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ కొండయ్య లతో కలిసి పూలమాలలు వేసి పుష్పాంజలు ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజీ ఎన్నో పోరాటాలు సాగించారన్నారు. సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప మహనీయుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని ప్రతి పౌరుడు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా జిల్లా వాసులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో వెంకటనారాయణ, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ ఆశయాలు స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమవుదాం

## - జిల్లా ఎస్పీ పి.జగదీష్

## - జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమవుదామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. జిల్లా జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా గాంధీ మహాత్మా జయంతి వేడుకలు నిర్వహించారు. మహాత్ముడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరంలో ఆయన అనుసరించిన అహింసా వాదం... ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలను స్మరించుకున్నారు. స్వదేశీ విధానం, గ్రామాల అభివృద్ధి, సమైక్యతా బావాన్ని గుర్తు చేసుకున్నారు. బాపూజీ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం పట్టుదలగా నిలబడి, ఆచరించి, భారతదేశం స్వాతంత్ర్యం సాధించుటలో కీలక పాత్ర పోషించారన్నారు. భారత దేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే తనదైన ముద్ర వేసి మహోన్నత వ్యక్తిగా అవతరించారన్నారు. బాపూజీ చూపిన అహింసా, సత్యం సిద్ధాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, ఎస్బీ సి.ఐ లు ధరణీ కిశోర్, క్రాంతికుమార్, రాయదుర్గం రూరల్ సి.ఐ వెంకట రమణ, ఆర్ ఐ రాముడు, కనేకల్లు ఎస్సై నాగమధు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, లక్ష్మినారాయణ, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న నిందితులు అరెస్టు

## - 6.3 తులాల బంగారు, 95వేలు రూపాయలు నగదు స్వాధీనం

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను తాడిపత్రి రూరల్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. రూరల్ పోలీస్ స్టేషన్లో డిఎస్పి రామకృష్ణ చోరీలకు సంబంధించిన వివరాలు మీడియా ముఖంగా వెల్లడించారు. తాడిపత్రి రూరల్ పరిధిలోని ఇగుడూరు గ్రామంలో కృష్ణమూర్తి,మొలక నారాయణస్వామి, సూర్యనారాయణ ఇళ్లల్లో వరుస దొంగతనాలు చోటుచేసుకున్నాయి. ఈ దొంగతనాలను అదే గ్రామానికి చెందిన దాసరి నాగేంద్ర, కడప జిల్లా యనమచింతల గ్రామానికి చెందిన భైరవుడు అనే ఇద్దరు నిందితులు ఇళ్ల తాళాలు పగలగొట్టి వరుస దొంగతనాలు పాల్పడినట్లు తెలిపారు. రాబడిన సమాచారం మేరకు సిఐ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో వెళ్లి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 2 లక్షల50 వేల రూపాయలు విలువలు చేసే 6.3 తులాల బంగారు ఆభరణాలు, 95వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకుని రిమాండ్ పంపుతున్నట్లు తెలిపారు.





# జాతిపిత గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం కృషి చేస్తాం

## - కదిరిలో రహదారిపై మహాత్ముడి విగ్రహం ఏర్పాటు చేస్తాం

## - గాంధీజీ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్‌న్యూస్ :** జాతిపిత మహాత్మ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం కృషి చేయడంతో పాటు ఆయన ఆశయాల సాధనకు పాటుపడుతామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని రాణిపేట స్కూల్లో ఉన్న గాంధీజీ విగ్రహానికి ఎమ్మెల్యే కందికుంట పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరికీ ఆదర్శనీయమైన జీవితం గాంధీజీ జీవితమని, రాజకీయ వ్యవస్థలో ఉన్న నాయకులు పూల హారం వేయడం కాకుండా ఆయన చెప్పిన విధానాలను పాటించాల్సిన అవసరం దేశానికి ఉందన్నారు. త్వరలోనే పట్టణంలోని రహదారి గాంధీజీ విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, మహిళా నాయకురాలు పర్వీన్‌భాను, నాయకులు తలుపుల గంగాధర్, కె.ఎస్. బహావుద్దీన్, కటిక ఖాదర్‌బాషా ఇతర నాయకులు పాల్గొన్న వారిలోఉన్నారు.

# రూరల్ ప్రాంతంలో కాలనీలను వరద ముంపునకు గురి కానివ్వం

- వచ్చే ఏడాది వర్షాకాలం లోపు పటిష్టమైన చర్యలు తీసుకుంటాం
- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత
- నడిమివంక ప్రాంతాల్ని పరిశీలించిన కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి పంచాయతీలో ఉన్న కాలనీలు వరద ముంపుకు గురి కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. నడిమివంక చుట్టూ ఉన్న కాలనీలను ఆమె జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎంపీ పార్థసారథితో కలసి పరిశీలించారు. అలాగే నడిమివంకలో పరిస్థితిని చూశారు. కాల్వలో పూడిక పేరుకుపోయి.. పిచ్చి మొక్కలు పెద్ద ఎత్తున పెరిగి ఉండటాన్ని గమనించారు. గతంలో భారీ వర్షాల సమయంలో వచ్చిన వరదల కారణంగా కాలనీ వాసులు పెద్ద ఎత్తున నష్టపోయిన విషయాన్ని ఎమ్మెల్యే సునీత కలెక్టర్ కు వివరించారు. వందలాది కుటుంబాలు సర్వం కోల్పోయాయన్నారు. మరోసారి భారీ వర్షాలు కురిస్తే ఇలాంటి పరిస్థితి ఉంటుందన్నారు. అందుకే కాల్వ చుట్టూ ప్రొటెక్షన్ వాల్ నిర్మించాలని ఆమె అభ్యర్థించారు. దీనిని మరోసారి పూర్తి స్థాయిలో పరిశీలించి.. ఎలాంటి పనులు చేపట్టాలి.. అందుకు ఎంత వరకు నిధులు అవసరం అన్నది అంచనాలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముందుగా కాల్వలో పూడిక తీయాలని.. పిచ్చి మొక్కలు తొలగిస్తే నీటి ప్రవాహానికి అడ్డంకులు



ఉండవని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ 2016లో కాల్వ పూడిక తీశామని.. గత ప్రభుత్వం ఏమాత్రం దీని గురించి పట్టించుకోలేదన్నారు. అందుకే గతంలో వరదలు వచ్చినప్పుడు భారీ నష్టం జరిగిందన్నారు. ఈసారి అలాంటి పరిస్థితి రానివ్వమన్నారు. వచ్చే వర్షాకాలం లోపు పటిష్టమైన చర్యలు తీసుకుని.. కాలనీల్లోకి నీరు రాకుండా చూస్తామని సునీత హామీ ఇచ్చారు.

# గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దాం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న స్వరాజ్య సాధన కోసం,ఆయన ఆశయాలను మనమంతా కొనసాగించాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు సాకె భాస్కర్ తెలియజేశారు.మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం జెవివి నగర కమిటీ ఆధ్వర్యంలో టవర్ క్లాక్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ముడి ఆశయాలైన సంపూర్ణ మద్యపాన నిషేధం,నిరక్షరాస్యత నిర్మూలన,స్వరాజ్య సాధన వంటి వాటినే జెవివి తన ఆశయాలుగా తీసుకుని అనేక ఏళ్లుగా వాటి సాధన కోసం కృషి చేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు రాంరెడ్డి,వీరరాజు నగర నాయకులు లక్ష్మీనారాయణ,ప్రసాద్ రెడ్డి,నరసింహులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణపై కూటమి పార్టీల వైఖరి ప్రకటించాలి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటికరణపై కూటమి పార్టీలు స్పష్టమైన వైఖరి ప్రకటించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి సురేష్‌లు డిమాండ్ చేశారు.విశాఖ ఉక్కు పోరాట సమన్వయ సమితి పిలుపులో భాగంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని కలెక్టర్ కార్యాలయం ముందు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్షలు బుధవారం కొనసాగాయి. దీక్షలో నాయకులు మాట్లాడుతూ 32 మంది ప్రాణత్యాగంతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను బిజెపి ప్రభుత్వం అడ్డదారిలో చేస్తున్న ప్రైవేటీకరణను నిలుపుదలచేయాలన్నారు.పరిశ్రమను "స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్(సెయిల్)" లో విలీనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆలోచనలో ఉందని ప్రచారం చేస్తూ ఇంకో వైపు 4290 మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడానికి ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. మరోవైపు 2500 మంది కార్మికులను విఆర్ఎస్ ఇస్తామంటూ ప్రచారం జరుగుతోందన్నారు ,ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం కానివ్వమని జెప్పిన టిడిపి,జనేన, బీజెపీకూటమి పార్టీలు వారి మాట మార్చకుండా విశాఖ ఉక్కును ప్రైవేటుపరం కానివ్వకుండా పార్లమెంటులో పోరాటం చేయాలని,లేనిపక్షంలో ప్రజాప్రతినిధుల ఇళ్ళను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి,యువజన సంఘాల నాయకులు కుళ్లాయిస్వామి, నాగరాజు, వేమన, వీరేంద్ర, భాస్కర్‌బాబు,విష్ణు, కేశవ్, మనోజ్‌లు సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు రాజేష్, కృష్ణుడు, చిరంజీవి, పాల్గొన్నారు.

# పీఎం సూర్యఘర్ యోజన పథకం సద్వినియోగం చేసుకోండి..

**-ట్రాన్స్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూపతి**

**హిందూపురం మేజర్ న్యూస్:** ప్రస్తుత పరిస్థితులలో సామాన్య ప్రజల నుండి ఉన్నతమైన వర్గాల శ్రేయస్సు కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ యోజన పథకం కింద తమ ఇంటి పైకప్పుల పై సోలార్ ప్రాజెక్ట్ అమర్చుకొని ఆర్థికంగా లబ్ధి పొందడానికి అవకాశం ఉందని హిందూపురం డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూపతి,రాయలసీమ జోన్ పీఎం సూర్య ఘర్ నోడల్ ఆఫీసర్ రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని సదాశివ నగర్ లో బుధవారం ఉపాధ్యాయులు శిరీష రాణి, నరసింహ మూర్తి నివాసంపై రెండు మూడు కిలోవాట్ల సన్ మిత్ర: సన్ టెక్ సోలార్ సిస్టం అమర్చి విద్యుత్ గ్రిడ్ కు అనుసంధానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏడి నాగన్న,స్థానిక నోడల్ ఆఫీసర్ అబ్దుల్ రహీం,సన్ మిత్ర ఎండి ఓబులేష్,ఎం ఈఓ లు గంగప్ప. విష్ణు,లక్ష్మి కాంత్ రెడ్డి , ఉపాధ్యాయులు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు భూపతి, రామకృష్ణ మాట్లాడుతూ రాబోయే తరాలకు ఎంతో శ్రేయస్కారంగా ఉండే సోలార్ సిస్టం పట్ల అవగాహన పెంచుకొని ప్రతి ఒక్కరూ తమ నివాసాలపై సోలార్ సిస్టం ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసుకొని వినియోగించుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఇప్పటికే నీరు,బొగ్గు ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తారని ప్రస్తుతం కొంతమంది మేధాశక్తి శాస్త్రవేత్తలతో గాలి వెలుతురు ద్వారా



సోలార్ సిస్టంతో విద్యుత్ ఉత్పత్తి చేయడానికి అవకాశం ఏర్పడిందన్నారు. విద్యుత్ ఉత్పత్తి కష్టాలు అరికట్టడంతో పాటు ప్రజలకు ఆర్థికంగా లబ్ధి చేకూర్చేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్య ఘర్ యోజన పథకం కింద సబ్సిడీతో నివాస ప్రాంతాలకు సోలార్ సిస్టం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎంతో స్వతంతృప్తికరంగా ఉండే సబ్సిడీతో పాట సోలార్ ప్రాజెక్ట్ వల్ల వినియోగదారులకు ఎంతో లాభం చేకూర్తుందన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో 30 లక్షల సోలార్ సిస్టం కనెక్షన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సామాన్య ప్రజల నుండి ఉన్నతమైన వర్గాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# మతోన్మాద శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : మతోన్మాదం సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని కొందరు ప్రయత్నిస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి కోరారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి పురస్కరించుకుని ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నివాళి అర్పించారు. ఆ తర్వాత టవర్ క్లాక్ సమీపంలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అనంత వెంకటామిరెడ్డి మాట్లాడుతూ సత్యం, అహింసను ఆయుధాలుగా స్వాతంత్ర్యం కోసం గాంధీజీ అలుపెరుగని పోరాటం చేశారన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి జై జవాన్.. జై కిసాన్ నినాదంతో దేశాన్ని సంఘటితం చేశారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి పార్టీలు హిందుత్వం పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించడం దురదృష్టకరమని ఆయన తెలిపారు.

# ఘనంగా లియాఫీ ఆవిర్భావ దినోత్సవం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య (లియాఫీ) ఆవిర్భావ దినోత్సవం వేడుకలు బుధవారం నగరంలోని ఎల్ఐసి-1 కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఏజెంట్ వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లియాఫి జెండాను సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మధుబాబు ఎగరవేశారు. ఆయన ఏజెంట్లను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలోనే ఇన్సూరెన్స్ రంగంలో ఎల్ఐసీ అగ్రగామి సంస్థగా ఉండడానికి ఏజెంట్లు ,ఆఫీస్ సిబ్బంది ముఖ్య కారణమని కొనియాడారు.ఐఆర్‌డి ఏ ఆధ్వర్యంలో త్వరలో ఇన్సూరెన్స్ రంఘంలో అనేక మార్పులు వస్తున్నాయని, వాటిని దీటుగా ఎదుర్కోవడానికి ఏజెంట్లు సిద్ధంగా ఉండాలని తెలియజేశారు.గత నెలలో విజయవాడలో వరదలు వచ్చినప్పుడు ప్రజలను ఆదుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఏజెంట్లు నాలుగు లక్షలు రూపాయలు ఇవ్వడం చాలా



హర్షించదగ్గ విషయమని తెలియజేశారు. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా టవర్ క్లాక్ దగ్గర ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులులర్పించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ నందీశ్వర్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు సూరిబాబు ,లియాఫీ కడప డివిజన్ గౌరవ అధ్యక్షులు ఎస్ తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి కే వెంకటేశులు,కోశాధికారి బీ మల్లికార్జునయ్య, బ్రాంచ్ 1,2 నాయకులు బాలం భాస్కర్, బాలకృష్ణ, వెంకట్ నాయుడు, ఆదినారాయణ, యాహియబాబు, శ్రీనివాసులు తదితర ఏజెంట్లు పాల్గొన్నారు.

# ఘనంగా భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**కదిరి, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీరాష్ట్ర ఉపాధ్య క్షులు సోమగుట్ట విష్ణు వర్ధన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం బిజెపి నాయకులు పట్టణం లోని శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసిం హస్వామి దేవస్థానం లో వారి పేరు మీద ప్రత్యేక పూజలు చేయించా రు. అలాగే దేవస్థానం ముందు యాచకులకు దుప్పట్లు పంపిణీ అందించారు. ఆపై హిందూపురం రోడ్డులో ఉన్న సరస్వతి విద్యా మందిరం నందు మాధవ గురుకులంలో పిల్లల మధ్య భారీ కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. అనంతరం కదిరి ప్రభుత్వ వైద్యశాల నందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భార తీయ జనతా పార్టీ నాయకులు మాట్లా డుతూ విష్ణువర్ధన్ రెడ్డి విద్యార్థి దశ నుంచి ఉద్యమ స్ఫూర్తితో పోరాట పటిమతో విద్యారంగ సమస్య లపై పోరాడుతూ యువ మోర్చా నాయ కుడిగా నిరుద్యోగ యువకుల సమస్య లపై పోరాడుతూ తన వాచ్యతుర్యంతో అతి చిన్న వయసులోనే ఎన్నో అత్యున్నత బాధ్యతలలో జిల్లా యువ మోర్చా అధ్య క్షుడిగా, రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షుడి గా,జిల్లా బిజెపి అధ్యక్షునిగా,రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షు లుగా, ప్రధాన కార్యదర్శిగా అనేక బాధ్యతలు నిర్వర్తిం చి, రాష్ట్రంలో మంచి నాయకుడు గా గుర్తింపు పొందినట్లు తెలిపారు.మరెన్నో ఉన్నత పదవులు పొందాలని కోరుకు న్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రొద్దం ఉత్తమ రెడ్డి , జిల్లా



బిజెపి ప్రధాన కార్యదర్శి బూదిలి సుదర్శన్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు డి.ఎల్. ఆంజనేయులు,ఆర్గానిక్ సెల్ కన్వీనర్ శరత్ కుమార్ రెడ్డి, బిజెపి కార్యదర్శి నాగార్జున, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు హసనా పురం చంటి,సీనియర్ నాయకులు మైనుద్దీన్ ,ఎస్టి మోర్చా రాయల సీమ ఇంచార్జ్ హరినాయక్, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ బాబ్జాన్,ఏబీవీపీ ప్రతాప్ ఈడగొట్టు శ్రీనివాసులు, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ ఎన్.పి.కుంట వెంకట రమణ, లాయర్ ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసులు,సాయి,సురేంద్ర, బాబు రెడ్డి,హర్ష కుమార్ యాదవ్,కృష్ణమూర్తి,ఎన్ పి కుంట మైనార్టీ మండల అధ్యక్షుడు చాంద్‌బాషా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హిందూపురంలో విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలోని దండు రోడ్డు లో ఉన్న రూపా వృద్ధాశ్రమం లో బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు హిందూపురం బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు, దుప్పట్లను అందించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి తిరుపతి జిల్లా ఇంచార్జ్ పి డి పార్థసారథి మొట్టమొదటగా స్వాతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విష్ణు వర్ధన్ రెడ్డి విద్యార్థి నాయకుడిగా తన ప్రస్థానము ప్రారంభించి గత 30 ఏళ్లుగా అనేక విద్యార్థి, యువజన, ప్రజా ఉద్యమాలలో పాల్గొని, పార్టీకి మంచి పేరు తీసుకువచ్చారని, మునుముందు వారు మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని కోరుకొంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా



ఉపాధ్యక్షులు వరప్రసాద్,అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్, జిల్లా కార్యదర్శి తిరుమలేశ్, సీనియర్ నాయకుల వి.శంకర్ ,దివాకర్ నాయుడు ,బండి కిష్టప్ప ,మోహన్ ,సునీల్ ,బద్రి,ఛాలెంజ్ రాముడు ,ఓబిసి జిల్లా నాయకులు సడ్లపల్లి కిష్టప్ప ,నరేష్ ,ఉదయ్ కుమార్ ,మణికంఠ ,లక్ష్మి నారాయణ ,సురేష్,రామాంజి, నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత గాంధీజీ జయంతి వేడుకలు

**కదిరిటౌన్, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్లపల్లి సమీపంలోని ఉన్న హరీష్ పాఠశాలలో ప్రిన్సిపాల్ యం.యస్. కిరణ్ అధ్యక్షతన బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహా దూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆంగ్లే యుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధిం చిన నాయకులలో అగ్రగణ్యుడు గాంధీజీ అన్నారు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలని తెలిపారు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలని, కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటిచెప్పిన మహనీయుడు మహాత్మ అన్నారు. చరిత్రకారుడు ఆర్ బి క్రీబ్ ప్రకారం మహాత్మా గాంధీ ఆలోచనా విధానం కాలంతో పాటు పరిపక్వత చెందింద న్నారు. గాంధీజీ లండన్ లో చదువు కునే సమయంలో నిజాయితీ, నిగ్రహం, పవిత్రత, శాకాహారం అలవర్చుకున్నారని గుర్తుచేశారు. భారత దేశం తిరిగి వచ్చాక న్యాయవాదిగా పనిలో వైఫల్యం పొందటంతో దక్షిణాఫ్రికా వెళ్లిన గాంధీ అక్కడ పాతి కేళ్ళ పాటు వివిధ భారతీయేతర సంస్కృతుల ఆలోచనలను అర్థం చేసుకున్నారని



పేర్కొన్నారు. మహాత్మా గాంధీ పరిశీలనాత్మక మత వాతావరణంలో పెరిగారన్నారు. జీవితాంతం అనేక మతపరమైన సంప్రదాయాల నుంచి స్ఫూర్తి పొందారని, గాంధీ తల్లికి జైనులతో ఉన్న పరిచయాల వలన జైనమత ఆలోచనలైన కరుణ, శాకాహారం, ఉపవా సం, స్వీయ క్రమశిక్షణ, ప్రతిజ్ఞల ప్రభావం గాంధీ పై పడింద న్నారు. ప్రారంభ దశలో ఉన్న జైనమత ప్రభావం, తరువాతి కాలంలో గాంధీ అన్ని ఆలోచనలకూ మూలంగా నిలిచింద ని తెలిపారు. అదేవిధంగా లాల్ బహాదూర్ శాస్త్రి దేశ రెండో ప్రధానమంత్రిగా దేశానికి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. దేశంకోసం వీరు సేవలు అభినందనీ యమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ విద్యా విహార్ పాఠశాలలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలోని పైప్ లైన్ రోడ్ లో గల శ్రీ బాలాజీ విద్యావిహార్ ఉషోదయ పాఠశాలలో కరస్పాండెంట్ కే శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మహాత్మ గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో ఒక సామాన్య కుటుంబంలో జన్మించి శాంతి, అహింస అనే సిద్ధాంతాలతో తెల్లదొరలను మన దేశం నుండి తరిమి కొట్టడానికి ఎన్నో పోరాటాలు చేసిన ధీరుడు... ఉప్పు సత్యాగ్రహం, స్వదేశీ వంటి ఎన్న ఉద్యమాలు చేసిన నిగర్వి మహాత్ముడి ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు. అదేవిధంగా మహాత్మా గాంధీ అహింసా,సత్యం అనే ఆయుధాల ఔనత్యాలను కొనియాడారు .ఈ కార్యక్రమంలో ఏజీఎం రవీంద్రారెడ్డి, ప్రిన్సిపల్ శివరాం, పరిపాలన అధికారి అరుణకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాపూజీను అనుసరిద్దాం..
# స్వాతంత్ర్యాన్ని కాపాడుకుందాం..!

**– హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య**



రామగిరి మేజర్ న్యూస్ : బాపూజీని అనుసరిద్దాం స్వాతంత్రాన్ని కాపాడుకుం దాం అని హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగ య్య పేర్కొన్నారు. బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శ్రీహరిపురం గ్రామంలోని తన నివాసం లో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుంటిమద్ది రంగయ్య మాట్లాడుతూ మనందరం గాంధీజీ ఆచరించి చూపించిన మార్గంలో నడుస్తూ దేశంలో అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితులను గాడిలో పెట్టడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అదే అసలైన స్వతంత్ర భారతం అని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీహరిపురం, కుంటిమద్ది, శేషంపల్లి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతిపిత గాంధీజీ జయంతి మరచిన తహశీల్దార్ కార్యాలయ అధికారులు



నల్లమాడ ,మేజర్ న్యూస్ : నల్లమాడ తహసిల్దార్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించక పోవడం శోచనీయమని పలువురు ఆరోపించారు. ప్రభుత్వమే అధికారి కంగా మహాత్ముడి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి అన్నికార్యాల యాలకు సెలవుగా ప్రకటించి గాంధీ జయంతి సందర్భంగా వేడుకలు నిర్వహించాలన్న ఆశయానికి నల్లమాడ తహసిల్దార్ కార్యా లయం అధికారులు గాంధీ జయంతిని నిర్వహించకపోవడం గాంధీ జయంతి పైన ఉన్న శ్రద్ధ ఎంతో అర్థమవుతుంది. దీంతో ఉన్నతాధికారులు గాంధీ జయంతి నిర్వహించని అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాల్సిందే.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలకు చేతులెత్తి మొక్కాలి... ఎంపీపీ

ముదిగుబ్బ మేజర్ న్యూస్: పట్టణాలు, వీధులు, గ్రామాలలో నిత్యం పేరుకుపోయే వ్యర్థా లను, దుర్గంధ, ప్రమా దకర వ్యర్థాలను తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి వాటిని తొలగిం చి, తరలిస్తూ ప్రజల ఆరోగ్యాలను పరిర క్షిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేవని వారి సేవలను చేతులు ఎత్తి దండం పెట్టాలని బుధవారం స్థానిక పంచాయతీ కార్యా లయం ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛ తాహి సేవ కార్యక్ర మంలో ఎంపీపీ ఆది నారాయణ యాదవ్ పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఈ సేవా కార్యక్రమాలలో భాగంగా గాంధీ జయంతి నాడు పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగు తుందన్నారు. అందులో భాగంగా స్వభావ స్వచ్ఛత, స్వచ్ఛతా సంస్కార్ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్యక్రమా లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోం దని తెలిపారు. పరిసరాలు, పట్ట ణాల పరిశుభ్రత కోసం నిత్యం శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తింపుగా గాంధీ జయంతి రోజున వారిని సన్మా నించడం అభినంద నీయమని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశు భ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరుగుతుందని ఆదినారాయణ యాదవ్ పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా పరిశుభ్ర త నిమిత్తం పంచా యతీ ప్రత్యేక తీర్మా నాన్ని చేపడుతుందని తెలిపారు, ప్రతిదినం గృహస్తులు వ్యాపా రులు వీధులలోకి పారిశుద్ధ్య కార్మికులు వాహనాలతో వచ్చే సమయానికి వ్యర్థా లను సిద్ధం చేసుకుని కార్మికులకు అందించా లన్నారు, శుద్ధి చేసిన అనంతరం వ్యర్థాలను వీధులలో వేసిన చర్యలు తీసుకుంటా మన్నారు. వైద్యులు, మందుల దుకాణదా రులు వినియోగించిన సూదులు, బ్యాండేజీ లను, మాంస దుకాణదారులు వారి దుకాణాలలో ఏర్పడే వ్యర్థాలను, వీధులలో వేయకుండా పారిశు ద్ధ్య కార్మికులకు అంద జేయాలని వీటిని ఉల్లంఘించిన జరిమానా వేయడానికి వీలుగా పంచాయతీ తీర్మానం చేపట్టను న్నట్లు ఈవోఆర్డీ కృష్ణ కుమార్ తెలిపారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి చంద్ర యుడు, పంచాయతీ సెక్రెటరీ మంజుల, ఓబిరెడ్డి, కృష్ణమూర్తి, పారిశుద్ధ్య కార్మికులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గాంధేయ మార్గమే మనందరికీ శిరోధార్యం..

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ బాబు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సత్యం, శాంతి, అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాల ద్వారా భారతదేశానికి స్వాతంత్రాన్ని సాధించి పెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ మార్గమే మనందరికీ శిరోధార్యమని అనంతపురం జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వీబీ భాస్కర్ బాబు తెలియజేశారు. గాంధీ జయంతి సందర్భంగా స్థానిక తాడిపత్రి బస్టాండ్ లోని మహాత్మగాంధీ విగ్రహానికి పలువురు బీసీ నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ బాబు మాట్లాడుతూ.. 1869 అక్టోబర్ 2న, గుజరాత్ లోని పోర్బందర్ గ్రామంలో కరమ్ చంద్, పుత్లి బాయ్ దంపతులకు గాంధీజీ జన్మించారన్నారు. 1891లో లండన్ లో బారిస్టర్ పట్టా పొంది.. దక్షిణాఫ్రికాలో ప్రాక్టీస్ చేస్తూ ఉండగా, అక్కడి భారతీయుల్ని ఆంగ్లేయులు పెడుతున్న ఇబ్బందులకు వ్యతిరేకంగా 1906లో మొట్టమొదటిసారిగా సత్యాగ్రహం చేసి,అరెస్టయి జైలు పాలైనారన్నారు. ఆపై ఇండియాకు వచ్చి గోపాలకృష్ణ గోఖలే, బాలగంగాధర్ తిలక్, అనిబిసెంట్ తదితరులతో కలిసి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున 1921లో సహాయ నిరాకరణను,1930లో ఉప్పు సత్యాగ్రహాన్ని, 1942లో క్విట్ ఇండియా ఉద్యమం వంటి అనేక పోరాటాలు నిర్వహించి, అహింస, సత్యాగ్రహ మార్గంలో 1947 ఆగస్టు 15న భారత్ కు స్వాతంత్ర్యాన్ని సిద్ధింపజేశారన్నారు. మహాత్ముడు ప్రజలందరికీ స్వచ్ఛత, ఆత్మ నిర్భరత, ధైర్యం, సర్వమత సమానత్వం గురించి నిరంతరం ప్రబోధించే వారన్నారు. అందరికీ కూడు, గుడ్డ, గూడు, విద్య, వైద్యం, ఉపాధి వంటి అన్నింటా సమాన అవకాశాలు ఉండాలన్నారు. భారతీయులందరూ ప్రేమ, సోదర భావం, ఐకమత్యాలతో మెలగాలని కోరుకున్నారన్నారు. అందరూ స్వీయ క్రమశిక్షణను పాటిస్తూ.. దేశ ప్రగతికి – ప్రపంచ శాంతికై కృషి చేయాలన్నారని తెలిపారు. 1948 జనవరి 30న నాథూరామ్ గాడ్సే చే హత్య గావింపబడటం, భారతీయులందరినీ శోకసంద్రంలో ముంచేసిందన్నారు. ఆ మహనీయుని త్యాగాలను నిరంతరం స్మరించుకుంటూ, వారి ఆశయాల లక్ష్య సాధనకు కృషి చేయడమే బాపూజీకి నిజమైన ఘనమైన నివాళులర్పించిన వారమవుతామని భాస్కర్ బాబు ఉద్బోధించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు కేశవ్ కుమార్, యువజన విభాగం అధ్యక్షుడు మనోజ్ కుమార్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## త్యాగనిరతికి... సేవ స్ఫూర్తి కి ప్రతీక మహాత్మ గాంధీ..

### గాంధీ ఆశయ సాధన జనసేన లక్ష్యం...

### ఘనంగా జయంతి వేడుకలు.. గాంధీ విగ్రహానికి ఘన నివాళులు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** త్యాగనిరతి.. సేవ స్ఫూర్తి కి ప్రతీక జాతిపిత మహాత్మా గాంధీ అని జనసేన నాయకులు పేర్కొన్నారు. బుధవారం గాంధీజీ జయంతిని పురస్కరించుకొని స్థానిక క్లాక్ టవర్ వద్దనున్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహాత్మా గాంధీ ఆశయ సాధన లక్ష్యంగా జనసేన పార్టీ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. గ్రామ స్వరాజ్యం కోసం జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, జిల్లా కార్యదర్శులు రాపా ధనుంజయ్, సిద్ధు, జిల్లా సహాయ కార్యదర్శులు జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు సదానందం, గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, హుస్సేన్, దరాజ్ భాష, నగర కార్యదర్శులు విశ్వనాథ్, లాల్ స్వామి, నగర సహాయ కార్యదర్శి ఆకుల అశోక్, రాప్తాడు మండల అధ్యక్షులు గంటా రామంజి, వీరమహిళలు దాసరి సరిత, శరణ్య, కార్యక్రమాల కమిటీ సభ్యులు కలిమిశెట్టి వెంకటేష్, సంతోష్ మరియు నాయకులు ప్రసాద్, గోవర్ధన్, సల్మాన్, హీద్దూ, బళ్లారి అనిల్, హరికృష్ణ, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపిటిఎఫ్ 20వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేద్దాం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938 )80 వసంతాలు పూర్తిచేసుకుని 20 వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు ఈనెల 6 ,7 ,8 తేదీలలో విజయనగరంలో అట్టహాసంగా జరగనున్నాయి. సమాజ శ్రేయస్సు, విద్యా ప్రగతి, ఉపాధ్యాయ సంక్షేమం లక్ష్యాలుగా గత 80 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్లో సమసమాజ స్థాపనలో ఎనలేని కృషి చేస్తున్నటువంటి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) 80 వసంతాల ఓక్ జూబ్లీ వేడుకలు నిర్వహించుకుంటున్న సందర్భంగా మేధావులు, విద్యావంతులు, సామాజిక ప్రజా కళాకారులు, ఉపాధ్యాయినీ , ఉపాధ్యాయులు అనంతపురం జిల్లా అన్ని మండలాల ఏపీటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు హాజరై చారిత్రక నైపద్యమున్న సంఘం చారిత్రక రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత స్వతంత్ర సమరయోధులు భారత విప్లవ శంఖారావం షహీద్ భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జన్మోహన్ సింగ్ హాజరవుతున్నారు. ఈ సందర్భంగా సమాజ అవసరాలు గత నాలుగు సంవత్సరాలుగా విద్యావ్యవస్థలో వచ్చినటువంటి మార్పులు, విద్యార్థి, ఉపాధ్యాయ సంక్షేమానికి పాలకవర్గాలు తీసుకున్నటువంటి నిర్ణయాలు, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పోరాటాలు ,తదితర అంశాలపై చర్చించి రాబోయే నాలుగు సంవత్సరాలలో రాష్ట్ర దేశ విద్యాభివృద్ధికి పాఠశాలల రూపురేఖలు మార్చే విధంగా సమాజ అవసరాలకు అవసరమైన మార్పులను మౌలికమైనటువంటి తీర్మానాల రూపంలో పాలకవర్గాలకు దిశా నిర్దేశం చేసే సందర్భంలో ఈ చారిత్రక కార్యక్రమంలో మీరంతా భాగస్వాములై 20వ విద్యా వైజ్ఞానిక మహాసభలు విజయవంతం చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పోరాట సంఘాల్లో ముందు వరుసలో ఉందని చాటి చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస నాయక్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 80 వసంతాల ఓక్ జూబ్లీ 20వ రాష్ట్ర మహాసభల ఆహ్వాన పత్రికలు పోస్టర్స్ ను నాయకులు ఆవిష్కరించారు. జరిగింది.కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కుల శేఖర రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీక్,గౌరవాధ్యక్షులు వరప్రసాద్,అదనపు కార్యదర్శి ఆంజనేయులు నాయక్, రాష్ట్ర ఐఫియా సభ్యులు సత్యప్రసాద్,జిల్లా పూర్వ అధ్యక్షులు రవీంద్ర,ఇతర నాయకులు ఫక్రుద్దీన్ గోవింద్ రెడ్డి, తిరుపాల్ నాయక్ ,బాలాజీ నాయక్ ,ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తగ్గుపర్తి, ఎర్రగుడి గ్రామ పంచాయతీలలో చెత్త నుండి సంపద కేంద్రం ప్రారంభం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛత హీ సేవా – 2024 ముగింపు కార్యక్రమంలో భాగంగా తగ్గుపర్తి మరియు యర్రగుడి గ్రామ పంచాయతీలలో ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం చెత్త నుండి సంపద కేంద్రం దగ్గర ఓపెనింగ్ ఇనాగరేషన్ నిర్వహించారు. అనంతరం క్లాప్ మిత్రాలకు శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి మాధవ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వర్ల శంకర్, గ్రామ సర్పంచ్ లు మౌనిక, ప్రకాష్ రెడ్డి మండల ఉపాధ్యక్షురాలు పుష్పవతి గ్రామ టిడిపి నాయకులు వెంకట నాయుడు, లక్ష్మి నారాయణ, సచివాలయం సిబ్బంది, క్లాప్ మిత్రులు, గ్రామ ప్రజలు అశోక్, చిరు, గోపాల్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్, గ్రీన్ భారత్ ఉద్యమానికి సాయపడదాం..

### ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విష్ణు ప్రియ..

### గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని నిర్మిద్దాం.. స్వచ్ఛత హీ సేవ ముగింపు వేడుకలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని స్థానిక ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో గాంధీ జయంతి వేడుకలు, స్వచ్ఛత ఈ సేవ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం విష్ణు ప్రియ నేతృతంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలకు గత నెల సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తారీకు వరకు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో మా కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం అనేక ప్రాంతాలను శుభ్రపరచడం, మొక్కలు నాటడం రక్తదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని వీటిలో యువత పాత్ర అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో జాతిపిత మహాత్మా గాంధీ పటాలకు పుష్పాం జలి ఘటిస్తూ నివాళులు అర్పించిన అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి కే .మహేంద్ర జిప్సిల్ల నందిత కేంద్రీయ విద్యాలయ విద్యార్థి సుంకర నవని ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో ఘనంగా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్

### ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో పెద్ద ఎత్తున పాల్గొన్న టిడిపి శ్రేణులు

### ఐదేళ్ల తర్వాత రాష్ట్రంలో స్వాతంత్ర్యం కనిపిస్తోంది..వెంకట శివుడు యాదవ్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాలతో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ వేడుకల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ హాజరు కాగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా మహాత్మా గాంధీజీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు స్వాతంత్రం కోసం చేసిన పోరాటాల్ని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి మహనీయులను భావి తరాలకు ఎప్పటికీ గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ అన్నారు. గాంధీజీ ఆ రోజు గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుందని చెప్పారని.. అందుకే గ్రామాల అభివృద్ధి ప్రభుత్వం అధిక ప్రాధాన్య ఇస్తోందన్నారు. గత ఐదేళ్లలో గ్రామాల అభివృద్ధి అటుంచితే.. ప్రజలు స్వేచ్ఛా, స్వాతంత్రాలకు దూరమయ్యారన్నారు. ఐదేళ్ల తర్వాత స్వాతంత్రం తిరిగి వచ్చిందన్న భావనలో ప్రజలు ఉన్నారన్నారు. తమ ప్రభుత్వానికి ప్రజల రక్షణ, వారి యోగక్షేమాలే ముఖ్యమని టీడీపీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, మాజీ గాండ్ల కార్పొరేషన్ చైర్మన్ విశాలాక్షి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత నాయకుడు నెట్టెం బాలకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు నారాయణ స్వామి యాదవ్, మణికంఠ బాబు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, కురుబ నారాయణస్వామి, డిష్ ప్రకాష్, నాగభూషణ, వెంకటరాముడు, రమేష్ బాబు, హేమంత్, గురు, భవాని, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
# గాంధీ జయంతి వేడుకలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దేశ స్వాతంత్రం కోసం అహింస మార్గాల్లో పోరాటం జరిపి, దేశ ప్రజలకు స్వతంత్ర ఫలాలను అందించిన గొప్ప మహనీయుడు మహాత్మా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం జనరల్ సెక్రెటరీ అబ్బాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోనియా శీన తెలిపారు. పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణం లో ఉన్న గాంధీ జయంతి విగ్రహానికి మహాత్ముని జయంతిని పురస్కరించుకొని బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. దేశ స్వాతంత్రం కోసం ఆయన చేసిన త్యాగాలను కొనియాడారు. స్వరాజ్య సాధన కోసం సత్యం, అహింస మార్గాలను ఎంచుకొని వాటిపట్ల ప్రజలను చైతన్య పరచి, చివరికి అహింసా మార్గంలో విదేశీయుల పాలన నుంచి దేశానికి విముక్తి కలిగించి, స్వాతంత్ర ఫలాలను భారతజాతికి అందించిన గొప్ప దార్శినికుడు, మానవతావాది, అహింస వాది మహాత్మా గాంధీ అని నాయకులు కీర్తించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు కుమారస్వామి, మీనుగ ఓబులేసు, పాల్తూర్ హనుమంతు, అహ్మద్, చెట్ల రాముడు తదితరులు పాల్గొన్నారు.

## సన్ రైజర్స్ పాఠశాలలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు




**బెళుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన బెళుగుప్ప లోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు (రిటైర్డ్) సిరిపురం నాగరాజు హాజరై ఉపాధ్యాయులతో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ, శాంతి మార్గం, అహింస ద్వారానే దేశానికి స్వాతంత్రం తీసుకురావడం జరిగిందన్నారు. మహాత్మా గాంధీ జీవిత విశేషాలు, బాపూజీ కలలుగన్న స్వరాజ్యం సహకారమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. ప్రపంచానికి అహింస, పరమత సహనం, సత్యాగ్రహం సిద్ధాంతాలను అందించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా విద్యార్థులకు వకృత్వపు, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ముఖ్యంగా ఆరవ తరగతి విద్యార్థి కమ్మర తరుణ్ గాంధీజీ వేషధారణతో అలరిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం సంధ్య, మమత, నాగవేణి, భారతి, సుకన్య, శిరీష, మాలశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి గాంధీ జయంతి వేడుకల్లో కుందుర్పి కేజీబీవీ విద్యార్థుల ప్రదర్శన



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో కుందుర్పి కేజీబీవీ విద్యార్థులు వేస్టేజ్ వస్తువులతో తయారుచేసిన అలా కూర్చుకున్న ప్రదర్శించినట్లు కేజీబీవీ ప్రత్యేక అధికారి నిర్మల తెలిపారు. స్వచ్ఛతహిసేవ 2024 కార్యక్రమంలో భాగంగా వేస్టేబుల్స్ వ్యక్తి వస్తువులతో కళాకృతం తయారు చేయడంలో కుందుర్పి కేజీబీవీ విద్యార్థులు తయారు చేసిన వస్తువులను జిల్లా కేంద్రంలో గురువారం నాడు విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎంపీలు, ఎమ్మెల్యేలు జిల్లా స్థాయి అధికారులు విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది కవిత లత శ్రీ తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా మహాత్మ గాంధీ
# జయంతి వేడుకలు
### మండల వ్యాప్తంగా గ్రామసభలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారత స్వరాజ్య సాధన కోసం అహింసా మార్గాన, ఆంగ్లేయుల కబంధహస్తాల నుంచి దేశ స్వాతంత్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని, ప్రజల్లో చైతన్యం కలిగించి భారతదేశానికి స్వాతంత్ర ఫలాలను అందించిన గొప్ప మహనీయులు, గాంధీజీ అని వక్తలు కొనియాడారు. మండలంలో ఆమిద్యాల, చిన్న ముష్టూర్, రాయంపల్లి, నేరమెట్ల, ఇంద్రావతి గ్రామాల్లో మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమిద్యాల సచివాలయం 1,2 ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి కె. మహబూబ్ బాషా, సచివాలయ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరికృష్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్ భార్గవి, జనార్ధన్, డిజిటల్ అసిస్టెంట్ నూర్ మహమ్మద్, వ్యవసాయ సిబ్బంది మీనాక్షి, మహిళా పోలీసులు పద్మావతి, లక్ష్మి, సర్వేయర్ భాస్కర్, వీఆర్వో రాధమ్మ, ఏఎన్ఎం లు చాముండేశ్వరి, కోమల, అంగన్వాడి సిబ్బంది, ఉపాధి సిబ్బంది రామకృష్ణ, స్థానిక తెదేపా శ్రేణులు మాజీ ఎంపీపీ సుంకర రత్తమ్మ, ఎర్రి స్వామి, శ్రీధర్, ఆనంద్, రామాంజనేయులు, సూర్య నారాయణ, విజయ్, నారాయణస్వామి గాంధీ జయంతిని పురస్కరించుకుని మహాత్ముని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించి పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. రాయింపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి వశికేరి మహేష్, సచివాలయ సిబ్బంది, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, సత్యప్ప, నరసింహులు, వెంకటేష్, ఓబుల్ రెడ్డి తదితరులు గాంధీ జయంతి సందర్భంగా మహనీయుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. తదుపరి గ్రామసభ ఏర్పాటు చేసి సమావేశంలో స్వచ్ఛతాహి సేవ, సంక్షేమ కార్యక్రమాలు, గ్రామంలో అభివృద్ధి పనులు, ఉపాధి పనుల ఎంపిక పట్ల చర్చించారు. చిన్న ముష్టూర్ గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి రమణ కుమార్, సచివాలయ సిబ్బంది దుర్గాప్రసాద్, ఓం ప్రకాష్, వెంకటేష్, స్థానిక తెదేపా నాయకులు నెట్టెం రాంబాబు, మాదినేని రవి, శివరాం, బాణాల రాజశేఖర్ గాంధీ జయంతిని పురస్కరించుకుని జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ సభను ఏర్పాటు చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. నెరమెట్ల గ్రామంలో పంచాయతీ కార్యదర్శి వశికేరి మహేష్, సచివాల సిబ్బంది గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. లత్తవరం లో ఆరోగ్య విస్తరణ అధికారి గోవిందు, ఏఎన్ఎం చంద్రకళ, హెల్త్ అసిస్టెంట్ ఎం. నాగరాజు, ఆశా కార్యకర్తలు మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మహాత్మా గాంధీ ఆశయాలు ఆచరణీయమని కొనియాడారు.





## బాపూజీ జయంతి సందర్భంగా గుడి బడులను శుభ్రం చేసిన విలువల బడి విద్యార్థులు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** జాతిపిత బాపూజీ 155వ జయంతి వేడుకలను పెందుర్తి మండల వ్యాప్తంగా అన్ని విలువల బడుల్లోనూ కన్నుల పండుగ నిర్వహించారు. సామాజిక సేవ కార్యక్రమాలకు కేరాఫ్ గా నిలిచిన ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న విలవలబడి విద్యార్థులు బాపూజీ జన్మదినం సందర్భంగా విలువలబడి విద్యార్థులు తమ గ్రామాలలో "గ్రామసేవ" కార్యక్రమాన్ని నిర్వహించి వారి గ్రామాలలో బడి, గుడి పరిసర ప్రాంతాలను శుభ్రపరచి, ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తను తొలగించి, మొక్కలు నాటి గాంధీజీకి నివాళిగా అర్పిచారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గాంధీజీ సత్యం, అహింసలనే తన ఆయుధాలుగా చేసుకుని ప్రపంచానికే మార్గదర్శిగా, శాంతిదూతగా నిలిచారని, పరమత సహనాన్ని చాటారని, గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని మహాత్ముడికి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా విలువలబడి విద్యార్థులు తమగ్రామాలలో "గ్రామసేవ" కార్యక్రమాన్ని నిర్వహించి అక్కడి బడి, గుడి పరిసర ప్రాంతాలను శుభ్రపరచి, ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తను తొలగించి, మొక్కలు నాటారు. గాంధీజీకి నివాళిగా విలువలబడి విద్యార్థులు చేసిన "గ్రామసేవ" కార్యక్రమాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామాల విలువలబడి ఉపాధ్యాయులు దిలీప్, నాగరాజు, శైలజ, అనిత, బాబు, చంద్ర, వరలక్ష్మి, శ్రీలత, మంజుల, సౌమ్య, మల్లికార్జున, కావ్య, లీలావతి, గిరిప్రసాద్, బాబుల్లా, కోఆర్డినేటర్లు శ్రీకాంత్, రఘువీర, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీనివాస విద్యానికేతన్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెళుగుప్ప లోని స్థానిక శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ హై స్కూల్ పాఠశాల నందు భారత జాతిపితగా కొనియాడ బడిన మోహన్ దాస్ కరంచంద్ గాంధీజీ 155వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వేముల శ్రీనివాసులు మాట్లాడుతూ మనందరికీ మహాత్మా గాంధీజీ జీవితం ఒక స్ఫూర్తిదాయకమని, ఆయన అనుసరించిన అహింస విధానాన్ని ప్రతి ఒక్కరు అలవరుచుకొని ఆ మార్గంలోని నడవాలని, మన సమాజంలో శాంతి ,అహింస ధర్మం, సత్యం లాంటి గొప్ప విషయాలను అందరికీ పంచాలని, మహాత్మా గాంధీజీ జాతిపితగా మన భారత జాతికి చేసిన సేవలు, స్వతంత్ర సమరంలో మహాత్మా గాంధీజీ అనుసరించిన అహింసా విధానాలు,ఆయన పాల్గొన్న ఎన్నో ఉద్యమాలు ముఖ్యంగా సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, స్వతంత్ర సమరాల గురించి, ఆయన గడిపిన జైలు జీవితం, రచించిన గ్రంథాలు, భారతజాతికి చేసిన సేవలు గురించి ఎన్నో విషయాలను విద్యార్థిని విద్యార్థులు




ఉపాధ్యాయులు తెలియజేశారు అనంతరం గాంధీ జయంతి సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం విద్యార్థులు బెళుగుప్ప మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రోగులకు బ్రెడ్, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గాండ్లపెంటలో గ్రామ సభ..

గాండ్లపెంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో బుధవారంఅధికారులు గ్రామసభ ఏర్పాటు చేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ మోహన్ రావు, ఈ ఓ ఆర్ డి సునీత ముఖ్య అతిథులుగా హాజర య్యారు. గ్రామసభలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం గురించి దాని వల్ల కలిగే ప్రయోజనాల గురించి, గ్రామంలో ప్రతి ఒక్క వీధులలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్పెషల్ ఆఫీసర్ మోహన రావు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, గాండ్లపెంట తెలుగు దేశం సీనియర్ నాయ కులు దొనికొండ ఆనంద్, అక్రమ భాష మాట్లాడుతూ మం డల హెడ్ క్వార్టర్ లో డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేయాల న్నారు. గాండ్లపెంట నుంచి అక్కమ్మ గారి గుట్ట వరకు మట్టి రోడ్డు నిర్మించాలని, అదేవిధంగా



ఎలుగూటివారిపల్లి నుంచి తిరుమల దేవరకొండ వరకు మట్టి రోడ్డు నిర్మిస్తే రైతులు వారి యొక్క పొలాలకు పోవడానికి పంటలో పండించుకో వడానికి సౌకర్యంగా ఉంటుందని స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది. మీరు మా సమస్యలను పై అధికారులను తెలియజేయాల్సి వలసిందిగా కోరుతూ గాండ్లపెంట గ్రామ పంచాయతీ సర్పంచ్ రహంతుల్లా, ఉప సర్పంచ్ నర్సారెడ్డి, జడ్.పి. హెచ్.ఎస్ స్కూల్ చైర్మన్ రెడ్డి నాయక్, ఎక్స్ మండల కో ఆప్షన్ మెంబర్ ఎస్ వి సికిందర్, మాజీ సర్పంచ్ కాకర్ల రవీందర్ రెడ్డి, ఎన్డీఏ ప్రభుత్వ కార్యకర్తలు యునస్, బాహా వుద్దీన్, సద్దాం, రంగ ప్ప, వలి, బయన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఈతోడులో ఘనంగా ఐసిడిఎస్ డే



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఈతోడు-2 అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ఐసిడిఎస్ డే పురస్కరించుకొని అంగన్వాడి కార్యకర్త రామాంజులమ్మ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలకు అందిస్తున్న సేవల గురించి అంగన్వాడీ కార్యకర్త వివరించారు. అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. సందర్భంగా నే మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో చిన్నారులతోపాటు తల్లులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో బ్లూ మూన్ విద్యార్థులు ప్రతిభ

కదిరి,మేజర్ న్యూస్:68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో బ్లూమూన్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ చాటా రు. జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు అండర్ 19 కరాటే కుమిత విభాగంలో జిల్లాస్థా యి నుండి రాష్ట్రస్థా యికి అర్హత పొందిన అండర్ 19 విద్యా ర్థులు బ్లూ మూన్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులుప్. సిరి, ఎం. నికిత, ఎం. రాహుల్ఎ స్జిఫ్ కరాటే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అక్టోబర్ ఒకటో తేదీన రాష్ట్రస్థాయి కరాటే పోటీలు రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వ హించారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో కరాటే కుమ్మితే విభాగంలో ప్. సిరి, ఎం. నికిత మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మనోహర్ రెడ్డి , హెచ్ఎం సురేందర్ రెడ్డి, మాధవ రెడ్డి, పిఈటి రామాంజనేయ రెడ్డి కరాటే మాస్టర్ షేక్షావలి పాల్గొన్నారు.



## ఎంపీడీవో కవిరాజుకు వీడ్కోలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం చేప ట్టిన బదిలీలలో ముది గుబ్బ ఎంపీడీవో కవి రాజుకు బదిలీ కాగా, బుధవారం అధికారులు ,ప్రజా ప్రతిని ధులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఎన్నికల ముందు ప్రథ మంగా ఎంపీడీవో గా ఎంపికైన కవిరాజ్ ముదిగుబ్బలో ఎంపీ డీవో గా పదవి బాధ్యతలు స్వీకరిం చారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల సమయంలో పక్క జిల్లాకు బదిలీ కాగా, ఎన్నికల అనంతరం గత ఆగస్టులో ముది గుబ్బ ఎంపీడీవో గా తిరిగి పదవి బాధ్య తలు స్వీకరించారు. ప్రస్తుతం చేపట్టిన బదిలీలలో ఆయన రోళ్ళ మండలానికి బదిలీ అయ్యారు. ఎంపీడీవో కవి రాజును స్థానిక ఎంపీపీ ఆదినారా యణ యాదవ్, వివిధ శాఖల అధికారులు ఘనంగా సన్మానిం చారు. మండల అభి వృద్ధికి తన వంతు కృషి చేశానని దానికి సహకరించిన ప్రజా ప్రతినిధులు, అధికారు లకు కృతజ్ఞతలని కవిరాజు పేర్కొన్నారు.

## ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు

పరిగి, మేజర్ న్యూస్ : పరిగి మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం మహాత్మ గాంధీ 155వ జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీపరిగి మండలం అధ్యక్షులు బంగారు చంద్ర ఘనంగా గాంధీ జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించారని ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం పరిగి మండల పరిధిలోని జిక్రియాగారి తల్లి మరణ వార్త తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ పరిగి మండల అధ్యక్షులు బంగారు చంద్ర మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.



## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే రాజు

### - పేద విద్యార్థిని నలినకు రూ.15వేల ఆర్థిక సాయం అందచేత



మడకశిర, మేజర్ న్యూస్: పేద విద్యార్థి నలిన కు 15000 రూపాయల ఉన్నత విద్య కోసం ఆర్థిక సాయం చేసి ఎమ్మెల్యే రాజు మానవత్వం చాటుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని అగలి పట్టణ కేంద్రానికి చెందిన నలినా అనే పేద విద్యార్థి డిగ్రీ పూర్తి చేసుకుని, ఉన్నత చదువు కోసం పీజీ ప్రవేశ పరీక్ష రాయగా, బుక్కరాయసముద్రం లో సెంట్రల్ యూనివర్సిటీ లో సీటు సాధించింది. నలినకు తండ్రి లేకపోవడంతో ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతూ ఉన్నత చదువుకు తనను ఆర్థికంగా ఆదుకోవాలని ఎమ్మెల్యే రాజుకు సెల్ ఫన్ ద్వారా సమాచారం అందించగా, ఆయన సానుకూలంగా స్పందించి ఆర్థిక సాయం అందజేస్తామని విద్యార్థినీ కి హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం బుధవారం అనంతపురం ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో విద్యార్థి నలినకు ఆయన15000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఉన్నత చదువు ల కోసం నాకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే రాజుకు జీవితాంతం రుణపడి ఉంటానని విద్యార్థి నలిన తెలిపారు.

## జాతిపితకు ఘనంగా నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల



**మడకశిర,మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మాగాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తెలిపారు. బుధవారం స్థానిక పట్టణం లోని మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ ప్రజలు మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగించాలని,దేశ బావి తరాల పౌరులు మహాత్మా గాంధీజీ ని ఆదర్శంగా తీసుకొనీ ఆయన అడుగుజాడల్లో ప్రతి పౌరుడు నడవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , కన్వీనర్ లక్ష్మీనారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు భక్తార్ సాబ్, జిల్లా లీకల్ సెల్ కార్యదర్శి రాధాకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయుడు, వైస్ చైర్మన్ నాగరాజు,డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, కౌన్సిలర్లు , ఉమా శంకర్, హనుమంతు, రమేష్, కార్యదర్శులు రంగే గౌడ్ , పుల్లయ్య, క్లస్టర్ ఇంచార్జ్ నరేష్ కన్నా, తెలుగు యువత తిమ్మరాజు, మీడియా కోఆర్డినేటర్ రవి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## ఎంజీఎం క్రీడా మైదానంలో భాష్యం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు..



హిందూపురం మేజర్ న్యూస్:- పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్ క్రీడా మైదానంలో భాష్యం పాఠశాల విద్యార్థులకు యాజమాన్యం క్రికెట్ పోటీలను నిర్వహిం చింది. చిన్నారులు క్రీడలలో పాల్గొనడం వల్ల ఉత్సాహం, ఉల్లాసం, శారీరక దృఢత్వం కలిగి ఉంటారని అన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పెద్ద ఎత్తున హాజరైన తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువుతోపాటు, ఆటపాటలు ఉండాలని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు . చిన్నారుల ఆట ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎంజీఎం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లోకనాథ్, భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ అశోక్, హెడ్మాస్టర్ విజయ మాధురి, వైస్ ప్రిన్సిపల్ మూర్తి, పాఠశాల సిబ్బంది ,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆర్థిక సాయం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: వరద తాకిడికి సర్వం కోల్పోయిన విజయ వాడ నిర్వాసితులకు తమ వంతు సాయం అందించడానికి సుమారు 12,500 ఆర్థిక సాయం అందజే సినట్లు పివిఎస్ పాఠశాల చైర్మన్ టీవీఎస్ నాయుడు తెలిపారు. వరద తాకిడిలో సర్వం కోల్పోయి నిరాసులైన వారిని ఆదుకోవడానికి తమ వంతు సాయం అందించాలన్న లక్ష్యం తో పాఠశాల యాజ మాన్యం విద్యార్థులు కలసి 12,500 సమీక రించి గాంధీ జయంతి సందర్భంగా ముఖ్య మంత్రి సహాయనిధికి డిడి రూపంలో పంపడం జరిగిందన్నా రు.ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో తమ వంతు సాయం ఎల్లవేళలా అందిస్తా మని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మహాత్మా గాంధీ, లాల్ బహు దూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి విద్యార్థు లకు మిఠాయిలు పంపిణీ చేశారు.

# మహాత్మాగాంధీ మార్గం అనుసరణీయం

**– శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి రత్న**




**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** మహాత్మాగాంధీ 155 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ స్వాతంత్రం తీసుకు వచ్చిన గొప్ప వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీని అలాంటి గొప్ప వ్యక్తిని అందరూ స్మరించుకోవాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ పిలుపు నిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీజీ 155 జయంతి వేడుకలు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారత జాతికి మహాత్మా గాంధీజీ గొప్ప స్ఫూర్తి ప్రదాత అన్నారు. దక్షిణ ఆఫ్రికాలో రైలు పెట్టె నుండి బయటకు తోసివేసిన సంఘటన మహాత్మా గాంధీజీ జీవితంలో గొప్ప మార్పును తీసుకువచ్చింది అన్నారు. సత్యం, అహింసలే ఆయుధాలుగా గాంధీజీ భారత స్వరాజ్య సంగ్రామ చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికారని, ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ లాంటి ఉద్యమాలలో యావత్ దేశ ప్రజలలో స్వరాజ్య స్ఫూర్తిని నింపి, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా శాంతియుత మార్గంలో పోరాడి భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చేలా కృషి చేసిన మహనీయుడు గాంధీ అన్నారు. ఎన్నో ఉద్యమాలకు అహింసా మార్గంలో రూపకల్పన చేసి గొప్ప మార్గదర్శకత్వం వహించారని తెలియజేశారు. అహింసా మార్గం యావత్ ప్రపంచానికి గొప్ప మార్గాన్ని చూపిందని, హక్కుల సాధనకు, మనసులోని ఆలోచనను అహింసా మార్గంలో తెలియజేయుటకు గొప్ప వరంగా నిలిచిందని అన్నారు. మహాత్మా గాంధీజీ మార్గం అనుసరణీయం, ఆచరణీయం అని పేర్కొంటూ ఆయన ఆదర్శాలు సత్యం, అహింస, ధర్మ మార్గాలు ప్రతి తరానికి స్ఫూర్తినిస్తూనే ఉంటాయన్నారు. మనదేశంలో నేడు అందరం ప్రశాంతంగా జీవిస్తున్నామంటే వారి యొక్క గొప్పతనమేనని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఎఆర్ డీఎస్పీ విజయ్ కుమార్, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆర్ఐ వలి, పెనుగొండ సిఐ రాఘవన్, సిసి రాఘవేంద్ర, ఎస్బి ఎస్సై ప్రదీప్ కుమార్ . ఎఆర్ ఎఎస్సై శ్రీరాములు, అధికారులు మరియు సిబ్బంది గాంధీ గారి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్, సిబ్బంది పాల్గొన్నారు.

## చిలమత్తూరు గ్రంథాలయంలో గాంధీ జయంతి వేడుకలు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు శాఖ గ్రంథాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రంథాలయంలో బుధవారం మహాత్మా గాంధీ 155వ జయంతి ని ఘనంగా జరుపుకున్నారు. జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరము గ్రంథాల అధికారి మల్లికార్జున మాట్లాడు తూ గాంధీజీ దేశానికి స్వతంత్రం సాధించేందుకు చేసిన ఉద్యమ త్యాగాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రజలు గ్రంథాలయ రీడర్స్ విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధీజీకి నివాళులర్పించిన సిపిఐ నాయకులు



తాడిపత్రి మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీజీ 155 జయంతి సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ సర్కిల్లో ఉన్న గాంధీజీ విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి టి.రంగయ్య, సిపిఐ పార్టీ తాడిపత్రి పట్టణ కార్యదర్శి చిరంజీవి మరియు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు స్వాతంత్రము తెచ్చిన మహనీయుడు గాంధీజీ అన్నారు. దేశానికి స్వాతంత్రము కంటే పారిశుద్ధ్యం అవసరమని స్వచ్ఛభారత్ కు శ్రీకారం చుట్టిన మహనీయుడు అని అన్నారు. పేదరిక%శీ%,నిరుద్యోగమును నిర్మూలించినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రమని చెప్పిన మహనీయుడు మహాత్మా గాంధీ జీ అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ నాయకులు ఉమా గౌడ్,రవి, సిపిఐ నాయకులు శ్రీరాములు,రమణ, చిన్న కుళ్ళాయప్ప, చిన్న కృష్ణుడు, బాషా, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి : ఎంపీడీఓ తేజోష్ణ



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో విలువైనవని, వారు ప్రజారోగ్య ప్రధాతలని ఎంపీడీవో తేజోష్ణ పేర్కొన్నారు.బుక్కరాయసముద్రం మండల కేంద్రం లోని సచివాలయం నందు ఎంపీడీవో తేజోష్ణ ఆధ్వర్యంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ముందుగా మహాత్మా గాంధీ 155వ జయంతిని పురస్కరించుకుని, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పారిశుద్ధ్య కార్మికులకు వారు చేసిన సేవలను గుర్తు చేసుకొని శాలువాలతో సత్కరించారు.ఎంపీడీఓ మాట్లాడుతూ. .ప్రపంచ దేశాలలో గొప్ప చరిత్ర కలిగినది మన భారత దేశమని, అలాంటి గొప్ప దేశచరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోయే వ్యక్తి మహాత్మా గాంధీ గారని, దేశ ప్రజలు అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ జీవితాలు ఎంతో మంది యోధుల త్యాగ ఫలమని, వారిలో గాంధీ గారు అగ్ర స్థానంలో ఉంటారన్నారు.వారి జయంతిని పురస్కరించుకుని వారికి నివాళిగా దేశ వ్యాప్తంగా "స్వచ్ఛ భారత్ దివస్" గా కూడా జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు. పారిశు ద్ధ కార్మికులు నిత్యం సమాజానికి అందించే సేవలు వెల కట్టలేనివని స్వచ్ఛభారత్ లో వారి పాత్ర విశిష్టమైనదని కొనియాడారు.సమాజం నిద్ర లేవక ముందే, గ్రామాలు, నగరాలు, పట్టణాల్లో, ఆయా ప్రాంత పారిశుద్ధ్య కార్మికులు స్వచ్ఛభారత్ సంకల్పంతో శుభ్రం చేస్తూ, ప్రజల ఆరోగ్య , పారిశుద్ధ్య పరిరక్షణలో నిత్యం సేవలందిస్తున్నారని వారు అభినందనీయులన్నారు.ఐదు సంవత్సరాల కాల వ్యవధిలో తన ఉద్యోగరీత్యా సహాయ సహకారాలు అందించిన మండల అధికారులకు, గ్రామ సచివాలయ ఉద్యోగులకు, ప్రజాప్రతినిధులకు, పంచాయతీ కార్మికులకు, పోలీస్ అధికారులకు, అన్ని శాఖల అధికారులకు, పాత్రికేయులకు, మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఎంపీడీఓ తేజోష్ణ , ఈఓఆర్డీ దామోదరమ్మ చేసిన సేవలను గుర్తు చేసుకొని, సర్పంచు పార్వతి , సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్మికులు శాలువాలతో సత్కరించి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచు పార్వతి , సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ బూదిగుమ్మ పద్మావతి, వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో ఉన్న బూదిగుమ్మ శ్రీ పద్మా వతి, వెంకటరమణ స్వామి బ్రహ్మో త్సవాలు గురువారం నుంచి ప్రారంభమ వుతున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా శ్రీవారి శరన్నవరాత్రుల సందర్భముగా అనగా స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం ఆశ్వీజ మాసం శుద్ధ పాడ్యమి నుండి 3-10-2024- తేదీ నుండి మొదలు12-10-2024 తేదీ దశమి వరకు జరుగులా గున ప్రజలు, కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు నిశ్చయించినారు ప్రతిరోజు అమ్మవారికి పూజలు జరుపుటకు భక్తులు తమ పేర్లు నమోదు చేసుకోవలసినదిగా కోరుచున్నాము అమ్మవారికి పూజలు సామాగ్రి పంచా మృతాభిషేకములు వస్త్రములు ప్రసాదమునకు కావలసిన వస్తువులు భక్తులు సమర్పించవచ్చు తమ పేర్లు గోత్రము నామాల మీద అర్చనలు పూజలు చేయబడును స్వామివారి మీకు మీ కుటుంబమునకు ఆయురారోగ్యము అష్టైశ్వర్యాములు కలగాలని ఆ భగవంతుని కోరుచున్నాము అని పురోహితులు వాసుదేవ శర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# వజ్రకరూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం జాతిపిత 155 వ జయంతి వేడుకలను పురస్కరించుకుని మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది డిపిఎమ్ఓ తిప్పేస్వామి, విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్ శంకర్, ఆరోగ్య విద్యా బోధకులు సత్యనారా యణ మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమం యొక్క ముఖ్య నాయకులలో ఒకరైన, అహింస యొక్క తత్వశాస్త్రం, వ్యూహానికి మార్గదర్శకుడైన మహాత్మా గాంధీ జన్మదిన ప్రతి ఏడాది అక్టోబర్ 2న జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని గుర్తు చేశారు. భారతదేశంలో మూడు జాతీయ సెలవు దినాల్లో గాంధీ జయంతి ఒకటిగా తెలిపారు. 2007 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అక్టోబర్ 2 దినాన్ని అంతర్జాతీయ అహింస దినోత్సవంగా ప్రకటించినట్లు చెప్పారు. సుభాష్ చంద్రబోస్ జాతీయ పితామహుడు గా పేర్కొనబడిన గాంధీ యొక్క అహింసాత్మక ప్రతి ఘటన సూత్రాలు బ్రిటీష్ వలస పాల నుండి స్వాతంత్రం కోసం భారతదేశము యొక్క విజయవంతమైన పోరాటంలో కీలక పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



కూడేరు, మేజర్ న్యూస్ : మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బుధవారం గాంధీ జయంతి వేడుకలు ను ఘనంగా జరుపు కొన్నారు పీఏబీఆర్ డ్యాంలో సత్య సాయి శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి కార్మికులు శ్రీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కార్మికులందరూ నివాళులర్పించి త్రాగునీటికున్న సమస్యల గురించి కార్మికుల కున్న జీతాలు ఈపీఎఫ్ గురించి తొందరగా చెల్లించేటట్లు చర్య తీసుకోవాలని మహాత్మా గాంధీ గారిని వేడుకోవడం జరిగింది. ఇప్పుడైనా గవర్నమెంట్ స్పందించి మాకున్న సమస్యలని తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు ఓబులు, యూనియన్ ప్రెసిడెంట్ ఎర్రి స్వామి, సెక్రెటరీ రాము, ట్రెజరర్ వన్నూరు స్వామి, డ్యాం కార్మికులు, సత్య సాయి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టుకతోనే బాబుకు తీవ్రమైన సమస్య

- బిడ్డ ఆయాసం గుర్తించలేని అంధులైన తల్లిదండ్రులు!
- కడుపులో ఉండాల్సిన అవయవాలు ఊపిరితిత్తుల స్థానంలోకి!
- ఫలితంగా ఊపిరితిత్తులు కుచించుకుపోయి ఆయాసం
- మూడున్నర నెలలకూ తగినంత బరువు పెరగని బాబు
- కిమ్స్ సవీరా ఆస్పత్రిలో విజయవంతంగా శస్త్రచికిత్స



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఆ బాబుకు తండ్రి పూర్తిగా అంధుడు. తల్లికి కూడా దాదాపు 50 శాతానికి పైగా అంధత్వం ఉంది. దాంతో, బాబు పుట్టినప్పటి నుంచే తీవ్రంగా ఆయాసం ఉండడాన్ని పాపం ఆ తల్లిదండ్రులు ఇద్దరూ గుర్తించలేకపోయారు. పుట్టిన మూడున్నర నెలల తర్వాత ఇక పాలు కూడా తాగలేని పరిస్థితి రావడం, ఆయాసం శబ్దాలు వినిపించడంతో అప్పుడు బంధువుల సాయంతో అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రికి తీసుకొచ్చారు. అక్కడ బాబును పరీక్షించిన కన్సల్టెంట్ పీడియాట్రీషియన్ డాక్టర్ ఎ.మహేష్ ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు.

"ఆ బాబుకు పుట్టుకతోనే అత్యంత తీవ్రమైన సమస్య ఉంది. పొట్టలో ఉండాల్సిన కొన్ని ముఖ్యమైన అవయవాలు ఊపిరితిత్తుల స్థానంలో ఏర్పడ్డాయి. వాటిలో కాలేయంలో కొంత భాగం, ప్లీహం (స్ప్లీన్), కొంతమేర పేగులు కూడా ఉన్నాయి. దాంతో ఊపిరితిత్తులకు తగినంత స్థలం దొరక్క అవి బాగా కుచించుకుపోయాయి. ఫలితంగా బాబు పెరగాల్సినంత బరువు కూడా పెరగలేదు. పుట్టినప్పుడు 3.8 కిలోల బరువు ఉండగా, తర్వాత మూడు నెలల్లో కనీసం రెండు కిలోలు పెరగాలి. కానీ, తీసుకొచ్చేసరికి కేవలం 4.7 కిలోలు మాత్రమే ఉన్నాడు. ముందుగా ఎక్స్ రే చేసి చూస్తే ఊపిరితిత్తుల వద్ద అంతా తెల్లగా ఉంది. దాంతో సీటీ స్కాన్ లాంటి ఇతర పరీక్షలు కూడా చేసి చూసినప్పుడు అసలు సమస్య తెలిసింది. నిజానికి ఇవన్నీ పుట్టక ముందునుంచే ఉంటాయి. బాబు పుట్టిన వెంటనే కూడా విపరీతమైన ఆయాసం ఉంటుంది. అయితే దురదృష్టవశాత్తు తల్లిదండ్రులు ఇద్దరూ అంధులు కావడంతో వారు బాబు ఆయాసపడడాన్ని గుర్తించలేకపోయారు. బంధువుల్లో కూడా అప్పుడప్పుడు వచ్చివెళ్లేవారు కావడంతో వారూ సరిగా తెలుసుకోలేదు. చివరకు ఎవరో ఒక్క బంధువు మాత్రం అప్పుడప్పుడు ఆయాసం వచ్చేదని చెప్పారు.

బాబు ఇక్కడకు రాగానే వెంటనే వెంటిలేటర్ మీద పెట్టి, అనంతరం కావల్సిన వైద్య పరీక్షలన్నీ చేసి డా. మనోహర్ గాంధీ, డా. గిరధర్ ల సహాకారంతొ చివరకు శస్త్రచికిత్స చేయడం ద్వారా అవయవాలన్నింటినీ అవి ఉండాల్సిన స్థానంలో పెట్టి మళ్లీ మూసేశాం. బాబును దాదాపు మరో రెండు మూడేళ్ల పాటు జాగ్రత్తగా పరిశీలించుకుంటూ ఉండాలి. ఎప్పటికప్పుడు తగిన టీకాలు ఇప్పించడం, వైద్యులకు చూపించడం ద్వారా.. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవచ్చు. సాధారణంగా ఇలాంటి కేసులు అప్పుడప్పుడు వస్తూనే ఉంటాయి గానీ, పుట్టిన వెంటనే తీసుకొస్తారు. ఇలా మూడున్నర నెలల వయసు వచ్చిన తర్వాత తీసుకురావడం మాత్రం అరుదు. ఈ కేసులో తల్లిదండ్రులు అంధులు కావడం వల్ల తమ బిడ్డ పడుతున్న బాధ వారికి తెలియలేదు. దానివల్లే కొంత99 ఆలస్యం జరిగింది. ఇప్పుడు ఎలాంటి ఇబ్బంది లేకుండా బాబు మంచి ఆరోగ్యంగా ఉన్నాడు" అని డాక్టర్ ఎ.మహేష్ వివరించారు.

# మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా పారిశుద్య కార్మికులకు దుస్తులు పంపిణీ

**పరిగి, మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిధిలోని సచివాలయం-1లో దివ్య ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మరియు బీజేపీ పెనుకొండ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రముఖ్ పరిగి వేణుగోపాల్ రావు గ్రేడ్ వన్ కార్యదర్శి అరుణ సమక్షంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం నూతన వస్త్రాలు బహుకరించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ప్రధాన కార్యదర్శి అమర దేవేంద్ర మండల అధ్యక్షులు బంగారు చంద్ర సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి అరుణ వడ్డే హనుమయ్య పాల్గొన్నారు. మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పలువురు నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పరిగి వేణుగోపాలరావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో అత్యంత ప్రముఖుడైన మహాత్మా గాంధీ అహింసా మార్గంలో ఉద్యమించి బానిస సంకెళ్లు తెంచి బ్రిటిష్ పాలకుల నుంచి దేశానికి విముక్తి కలిగించిన మహాత్ముడి బోధనలు నేటికీ అనుసరణీయమని ఆత్మాభిమానం ఆత్మగౌరవం వేరెవరో పరిరక్షించారు. మనకు మనమే వాటిని కాపాడుకోవాలని గాంధీ చెప్పిన మాటలు స్ఫూర్తిదాయకమన్నారు. జాతిపిత చూపిన బాటను అనుసరిస్తూ దేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే మన ముందున్న కర్తవ్యమని తెలిపారు. అనంతరం టీడీపీ రాష్ట్ర వడ్డెర సాధికార సమితి సభ్యులు వడ్డే హనుమయ్య మాట్లాడుతూ మాజీ ప్రధాని శాస్త్రి



గొప్పతనాన్ని ఈ రోజుల్లో ఇలాంటి నిజాయితీ గల నాయకులు చాలా అరుదుగా ఉంటారు. లాల్ బహదూర్ శాస్త్రి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడిస్తే భారతదేశం ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం. తన జీవితమంతా నిజాయితీగా బతికిన శాస్త్రి చనిపోయేవరకు సొంత ఇంటిని నిర్మించుకోలేక పోయారు దేశ ప్రధాని కాకముందు అలహాబాద్ మునిసిపల్ ఎన్నికలలో గెలిచిన సమయంలో ట్రస్టు ద్వారా వచ్చిన ఇంటి స్థలాన్ని తిరిగి ట్రస్టుకు అప్పజెప్పి మరణించే వరకు సొంత ఇల్లు లేకుండా జీవించిన నిరాడంబరుడు లాల్ బహదూర్ శాస్త్రి మరణాంతరం భారతరత్న పొందిన వ్యక్తులలో మొదటివారిగా నిలిచారు అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ విట్టపల్లి నాగరాజు సంజీవమూర్తి మహేష్ చేతన్ బాలరాజు సాయి గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అమావాస్య పూజలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : మహాలయ అమావాస్యను పురస్కరించుకుని అరుణాచలంలో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గతించిన పెద్దలను స్మరించుకుంటూ వారి పేరుతో మహేశ్వర పూజ నిర్వహించి సాధువులకు అన్నప్రసాదాన్ని పంచిపెట్టారు. అంతేకాకుండా సాధువులకు వస్త్రదానం సద్గురు ఆశ్రమం సహకారంతో నిర్వహించారు. అంతేకాకుండా గతించిన పెద్దలు వారి ఆత్మలు వైతరిణి నది కొరకు వారిని స్మరించుకుంటూ గోవులకు పూజ నిర్వహించి గోగ్రాసము అందించమని ఈ కార్యక్రమం మొత్తం మా కుటుంబ సభ్యులు , నా మాతృమూర్తి రుక్మని మరియు దాతలు సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించమని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు అంతేకాకుండా ప్రతి పౌర్ణమికి మహేశ్వర



పూజ గిరి ప్రదక్షిణ భక్తులకు అన్నపూర్ణేశ్వర సేవ అరుణాచలంలో క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని ఆసక్తి గారి వారు 8712345520లో సంప్రదించగలరు




## పోతుల లక్ష్మి నరసింహులుకు పద్మశాలి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సన్మానం

**అనంతపురము రూరల్‌మేజర్ న్యూస్ :** రాష్ట్ర పద్మశాలి సంక్షేమ,అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా నియమితులైన అనంతపురం జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మి నరసింహులును బుధవారం నగరంలోని స్థానిక పద్మశాలి సంఘం జిల్లా కార్యాలయంలో పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కొంతం సివరుద్ర, ప్రధాన కార్యదర్శి తాడురు చంద్రశేఖర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ ముగ్గురు చేనేత కులాలను ఆదరించడం అభినందనీయమన్నారు. తొలి విడత నామినేటెడ్ పదవుల ప్రకటనలో పోతుల లక్ష్మి నరసింహులుకు ఎంపిక చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పోతుల లక్ష్మి నరసింహులు మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు జింక సూర్యనారాయణ,గంజి రాము జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఏపీఎస్పీడీసీఎల్ ,శీల వెంకటస్వామి జూనియర్ అసిస్టెంట్ ఎస్కే యూనివర్సిటీ,బసపతి సురేష్ జూనియర్ అసిస్టెంట్ ఏపీ ఎస్పీడీసీఎల్,గుర్రం యుగంధర్ స్కూల్ అసిస్టెంట్,జింక మహేష్ స్కూల్ అసిస్టెంట్ ,వాసవి రామకృష్ణ రిటైర్డ్ ప్రిన్సిపాల్,గోరంట్ల శ్రీనివాసులు రిటైర్డ్ ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్,దేవరకొండ నరసింహులు రిటైర్డ్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ , రఘు, రాము తదితరులు శుభాకాంక్షలు అందజేశారు.

## తనకల్లులో స్వర్ణాంధ్ర గ్రామసభ..

తనకల్లు,మేజర్ న్యూస్ :మండల కేంద్రమైన తనకల్లు లోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నందు స్వచ్ఛత హీ సేవా, స్వర్ణాంధ్ర 2047, గ్రామీణ ఉపాధి హామీ పథకాల ప్రణాళికలపై బుధవారం అధికారులు గ్రామసభ నిర్వ హించారు. ముందుగా మహాత్మ గాంధీ




జయంతి పురస్కరిం చుకొని గాంధీ చిత్ర పటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామ ప్రణాళికలు తయారు చేసి వాటి ప్రజలకు వివరించారు. అనంతరం స్వేచ్ఛ హి సేవ కార్యక్రమంలో భాగంగా పురవీధు లలో ర్యాలీ చేస్తూ అంబేద్కర్ కూడలిలో మానవహారం ఏర్పడి ప్రతిజ్ఞ పలు నినాదా లు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో వెంకట రమణ , ఇంచార్జ్ ఈవోపీఆర్డి కృష్ణ మూర్తి రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ సరస్వతి, ఏపీవో మరియమ్మ, ఆరోగ్య శాఖ అధికారి ఓబులేసు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు లక్ష్మీదేవి, జయమ్మ, మండలం స్థాయి అధికారులు, సచివా లయం సిబ్బంది, ఉపాధి సిబ్బంది, ఆరోగ్య అంగనవాడి కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: రవి అస్తమించని బ్రిటి ష్ సామ్రాజ్యాన్ని అహింస ఆయుధంతో పోరాడి తరిమి వేసి దేశానికి స్వాతంత్రం అందించిన జాతిపిత బాపూజీ మహాత్మా గాంధీ అని, దేశ ప్రజలను కార్యోన్ము ఖులను చేయడం, ఐక్యతగా పోరాడడా నికి జై జవాన్.. జై కిసాన్ నినాదాన్ని అందించి ఏకతాటిపై తెచ్చిన ధీరుడు మాజీ



ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి అని వారు దేశానికి అందిం చిన సేవలు సదా అనుసరణీయమని ఎంపీపీ అధినేత యాదవ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీపీ కార్యాలయం లో బాపూజీ మహాత్మా గాంధీ, లాల్ బహు దూర్ శాస్త్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇతర దేశాల పాలనను పారదోలి స్వేచ్ఛ కోసం పోరాడే దేశాలకు మహాత్మా గాంధీ అహింస ఆయుధాన్ని అందించారని, వారి స్ఫూర్తితో వలస పాలనలో మగ్గుతున్న పలు దేశాలు అహింస, నిరాయుధీ కరణ ద్వారా స్వేచ్ఛ వాయువులు సాధించారన్నారు. దేశ స్వతంత్రం, అంటరా నితనం నిర్మూలన, జాతుల మధ్య వైరాన్ని నిర్మూలించ డానికి బాపూజీ ఎంతో కృషి చేశారన్నారు.. స్వతంత్ర భారతావని పై శత్రువులు అకస్మిక దాడి చేసి కబళించడానికి చేసిన ప్రయత్నాలను ఎదుర్కొనడానికి ప్రజలను ఐకమత్యం గా నిలపడానికి వారిని కార్యోనుముకులను చేయడానికి అప్పటి ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జై జవాన్ జై కిసాన్ నినాదాలను దేశానికి అందించారన్నారు. దేశానికి వారు అందించిన సేవలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతి నిధులు సర్పంచులు ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలనా ఆవిష్కరించి పూలమాలలు వేసి వారి సేవలను కొనియాడారు.

# మహాత్మా గాంధీ ఆశయాలు, అహింసా మార్గాలు అనుసరణీయం

**-పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ ఆశయాలు, అహింసా మార్గాలు అనుసరణీయమని, భారత పౌరులందరూ మహాత్ముని సూచనలు అనుసరిస్తూ దేశ ప్రతిష్టను పెంచే దిశగా ముందుకు సాగాలని పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, గ్రామ సర్పంచ్ మీనుగ లలిత, మండల విద్యాశాఖ అధికారి హెచ్. ఈశ్వరప్ప తెలిపారు. పట్టణంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, పాలకవర్గం సభ్యులు మహనీయులు జాతిపిత విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ అనుసరించిన అహింస మార్గాలను స్మరించుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతాహి సేవ ముగింపు కార్యక్రమంలో భాగంగా భారీ ప్రదర్శన చేపట్టారు. అధికారులు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పంచాయతీ కార్యాలయం నుంచి గడియార స్తంభం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవహారం ఏర్పాటు చేసి పచ్చదనం, పరిశుభ్రత పాటించడం ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత మన అందరి బాధ్యతగా గుర్తు చేశారు. పరిశుభ్రతకు కట్టుబడి ఉంటామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గడియార స్తంభం కూడలి, పాత బస్టాండ్, గుంతకల్ ప్రధాన రహదారి వద్ద చెత్తాచెదారాన్ని, మట్టి కుప్పలను పంచాయతీ సిబ్బంది తో కలిసి అధికారులు తొలగించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మకు ఘన నివాళులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని మాగేచెర్వు పంచాయతీ రంగేపల్లి గ్రామంలో మన జాతిపిత గాంధీ మహాత్ముడు చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బుధవారం బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ ఆదేశాల మేరకు రంగేపల్లి గ్రామం లో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ బి నరసింహులు గాంధీ చిత్ర పటం కి పూలహారం వేసి నివాళలు అర్పించడం జరిగింది. స్వచ్ఛ ఈ సేవ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి, వీధులలో ఫారిశుద్ధ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ శ్రీ కృష్ణ మూర్తి ,సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ వర్కర్స్, ఆరోగ్య సిబ్బంది, అనిమీటర్స్, వార్డు మెంబెర్ శ్రీనివాసులు, ఆంజనప్ప, సి కిష్టప్ప, కె నరసింహమూర్తి, అక్కులప్ప, మలసీమ సత్య నారాయణ, కె సుబ్బారాయుడు, కోనప్ప, చెన్నాపురం ఆంజనేయులు, చిన్న నరసింహులు, పీల్డ్ అసిస్టెంట్ రామాంజినేయులు గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## మహనీయుడు జాతిపిత మహాత్మ గాంధీ

**- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం. మధు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** దేశానికి స్వాతంత్రం కోసం అంటరానితనం కులమత వివక్షలేని సమ సమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం. మధు, ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి చెన్నంపల్లి శ్రీనివాసులు, శ్రీధర్, బాబు చెట్టా, గంగాధర్, చింత శ్రీనివాసులు, బాల రంగయ్య, సురేష్ శ్రీనివాసులతోపాటు అధిక సంఖ్యలో చేనేత కార్మికుల పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు జనసేన నాయకుల సన్మానం



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండల నూతన తహసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన జి మారుతి కి గోరంట్ల మండలంలోని జనసేన పార్టీ నాయకులు పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కార్యదర్శి సురేష్, మండల కన్వీనర్ సంతోష్, కార్యనిర్వాక కమిటీ సభ్యులు వెంకటేష్, గొల్ల అనిల్ కుమార్, నరేష్ యాదవ్, తిరుపాల్, రమేష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## సోమందపల్లిలో కెవిపిఎస్ జెండా ఆవిష్కరణ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ నందు కెవిపిఎస్ జెండావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల కార్యదర్శి ఎం వెంకటేశులు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జి అన్నమయ్య, మాట్లాడుతూ దళితుల సామాజిక ఆర్థిక సమానత్వ సాధనకై 1998 అక్టోబర్ 2న కెవిపిఎస్ ఏర్పడింది. దళితులపై దాడులు దౌర్జన్యాలు దళిత మహిళలపై హత్యలు అత్యాచారాలు అరికట్టాలని దళిత గిరిజనుల ప్రభుత్వ ఉద్యోగస్తులకు ప్రమోషన్లు ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్లు జస్టిస్ పున్నయ్య కమిషన్ సిపార్సులు అమలు చేయాలని దళిత గిరిజనులకు అండగా పోరాడుతున్న కెవిపిఎస్ పోరాడి సాధించుకున్న విజయాలు రాష్ట్రంలో ఏక సభ్య కమిషన్ ఎస్సీ ఎస్టీ కమిషన్ జస్టిస్ పున్నయ్య సిఫార్సులు దళితుల స్మశాన పరిరక్షణకు జీవో నెంబర్ 12:35 లాంటి అనేక విజయాలు సాధించింది అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు రామాంజనేయులు, బాబు, కే రవి, ఎస్ ఆనంద్, ఆనందప్ప, పూజారి నర్సింలు, వెంకట్ రాముడు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.